Reg. No. 1118. విడిపత్రిక ఒకఅణా.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA ROW

VOL 31. THE ANDHRA PATRIKA MADRAS, THURSDAY, 28-9-1944 No. 144

ఇటలీ పునర్నిర్మాణము

హెచ్చు స్వపరిపాలనాధికారము లివ్వబడునని చర్చిల్, రూజ్‌వెల్టుల ప్రకటన

లండన్, సెప్టెంబర్ 25: ఇటలీకి హెచ్చు స్వపరిపాలన మొసంగబడును. లండనులోను, వాషింగ్టనులోను సరాసరి తమ ప్రతినిధులను నియమించవలసినదిగా ఇటలీ కోరబడును.' అని నేడు చర్చిల్ రూజ్‌వెల్టుగారలు సమష్టిగా ప్రకటించిరి.

వాషింగ్టనులో ప్రెసిడెంటు రూజ్‌వెల్టు స్వంత నివాస స్థలము హైడ్‌పార్కులో ఇటలీ పౌరులు చర్చింపబడెనను విషయమును బయటపెట్టుచు ఉభయులు తమ ప్రకటనలో యిట్లు చెప్పుచున్నారు: "ఇటలీ ఆర్థిక పునరుద్ధరణమునకు తోడ్పడుటకుగాను మిత్రమండలివారి ఇంజనీర్లు, టెక్నిషియనులు, పారిశ్రామిక ప్రవీణులు ఇటలీకి పంపబడెదరు. ఇటలీ యితర దేశములతో మరల వ్యాపారము చేయు వీలగుటకుగాను శత్రువులతో వాణిజ్యము చేయుటకు సంబంధించిన చట్టములు మార్చబడును. ఇటలీలో యిప్పటి జనసామాన్యము చేసిన పనులు మిత్రమండలివారికి చాల సహాయకారులుగా నుండెను. ఇటలీప్రజలకును, ప్రభుత్వమువారికిని హెచ్చుభాగ్యత నొసంగుచో యిట్టి సంఘటనలు మరల జరుగకుండునందును. మిత్రమండలి కంట్రోలు కమిషను పేరు మిత్రమండలి కమిషనుగా మార్చబడును. ఇటలీలో బ్రిటిష్ హైకమిషనరు బ్రిటిష్ రాయబారియని పిలువబడును. అమెరికా హైకమిషనరుకు యిప్పటికే యిట్టి హోదా కలదు. ఇటలీలో ఆకలి బాధను, రోగములను, భయమును తొలగించుట ప్రధానకర్తవ్యమగుటచే అత్యవసరమగు మందులను సరఫరాలను పంపెదమని ప్రకటింపవలసినదిగా లోకోద్ధరణ సంఘమువారు కోరబడిరి."

[ఇటలీ పునర్నిర్మాణము విషయమై బ్రిటను అమెరికాలకు తీవ్రమగు భేదాభిప్రాయము లేర్పడినవని వార్త 21 వ నేటి ఆంధ్రపత్రికలో ప్రకటింపబడెను. రోమాజీ ప్రధాన పోలీసు అధికారి విచారణ సందర్భంలో రోం నగరమున జరిగిన అల్లరులను కూడ ఇటలీప్రభుత్వమున కివ్వబడిన సంకుచితాధికారము కారణమని కొందరు నూహించియుండిరి.]

రీగామీద ఆఖరుముట్టడి

జర్మనులతీవ్రప్రతిఘటన

మాస్కో, సెప్టెంబర్ 26: బాల్టిక్‌యుద్ధంలో తుదిఘట్టముగా రీగామీద ఆఖరుముట్టడికి రష్యనులు యిపుడు సాగిస్తున్నారు.

మరింత సంకుచితమగుచున్న కోస్తా ప్రదేశములో జర్మనులు మొండిగా పోరాడుతూ సోవియట్లకు ప్రతిఘటన నొసగుచున్నారు. రీగా జర్మనులకు మిగిలియుండే తుది పలాయన మార్గం. జర్మనుల బలాలు చక్రబంధములో తనులుకొనకుండునట్లు చేయటానికి రష్యనులు విశ్వప్రయత్నం చేస్తూన్నారు. జర్మను సేనలు ప్రతిఅడుగుకు నిరోధిస్తున్నవి.

రష్యనులు బాల్టికురంగంలోని జర్మనులను తుడిచివేయుటతోడనే తూర్పు ప్రష్యామీద తరువాత దెబ్బతీయగలరు.

జర్మనులు తమ సహాయులను రక్షణ స్థలాలను కాపాడుకోటానికి అనేక పోరాటవిమానాల నుపయోగించుచున్నారు. సోవియటు విమానాలకు, జర్మను విమానాలకు బలముగా విమానయుద్ధాలు జరుగుచున్నవి.

రీగాపై విజృంభణకు సంసిద్ధత

రీగాపై ఒక్కమారు పెద్దపెట్టున విజృంభించుటకు రష్యన్ సేనలు ఆయత్తమగుచున్నవి. జర్మనులరక్షణలను ముందుగా కొంతవరకు నాశనమొనర్చుటకు సోవియటు విమానాలు దాడులు సాగిస్తున్నవి. లాట్వియాకోస్తాలో వాల్మీరా పశ్చిమమున చిక్కుకొనియున్న జర్మన్ బలాలు రీగాకు చేరవలెనని విశ్వప్రయత్నం చేస్తూన్నవి. అక్కడనుండి వారు స్వదేశానికి నష్టపోని పోలీలుండునని వారి తలంపు.

ఎస్తోనియా పూర్తిగా రష్యనుల కైవశం

ఎస్తోనియా యంతా పూర్తిగా రష్యనుల కైవశమైందని జర్మన్ వార్తాసంఘ సైనిక విమర్శకుడు యీరాత్రి తెలిపెను. రష్యనులు బాల్టిక్ కోస్తా చేరవలెనను తమ ప్రథమ లక్ష్యమును సాధించి యికరీగా చుట్టుగల జర్మన్ బలాలను చుట్టుముట్టవలెననే రెండవలక్ష్యాన్ని నెరవేర్చుటకు ప్రయత్నింపబోతున్నారని యీ విమర్శకు డనెను.

సోవియటు ప్రకటన యిలా తెలిపెన: టాలిన్ వైరుతిని రష్యనులు ఎస్తోనియాలోని జర్మనులను నిశ్శేషమొనర్చుచూ పశ్చిమకోస్తాలో 200 పైగా జనావాసములను పట్టుకొన్నారు.

రీగావైపు మనసేనలు 5 పట్టణాలు 300 పైగా గ్రామాలు పట్టుకొనెను. సానోక్ ఆగ్నేయమున టురాక్ అను పట్టణమును సోవియట్లు స్వాధీనపరచుకొనిరి. ఈ టురాక్ అను వైద్య పట్టణం దక్షిణపోలెండులో కార్పేతియన్ కొండలమధ్య నున్నది. రాయిటర్

గురువారం చర్చిలు యుద్ధసమీక్ష

లండను, సెప్టెంబరు 26.— నిన్నటిదినం చర్చిలుగారు సతీసమేతంగ లండనుపు తిరిగివచ్చిరి. క్విన్స్‌మేరీ స్టీమరుపై వీరు క్విబెకుపు పోయి తిరిగివచ్చిరని ప్రకటింపబడినది. నేటిదినం చర్చిలుగారు కామన్సుసభలో ప్రవేశింపగానే సభ్యులు హర్షధ్వనులు గావించిరి.

గురువారంనాడు చర్చిలుగారు అంతర్జాతీయ పరిస్థితులుగూర్చి యుద్ధ స్థితిగూర్చి కామన్సుసభలో సమీక్ష గావించెదరని యు, మరుసటి దినం ఈ ప్రకటనపై చర్చ జరుగుననియు నేటిదినం ఈచెనుగారు ఒక ప్రకటన గావించిరి.

సింధుమాజీమంత్రి నిర్బంధం

అల్లాబక్సు హత్యకేసు పరిణామం

కరాచీ, సెప్టెంబరు 26: సింధు రెవన్యూ మంత్రి ఖాన్‌బహదరు ఎం. ఎ. ఖుహ్రోగారు నిన్నటిదినం తన మంత్రిపదవికి రాజీనామా ఇచ్చియుండిరి. గవర్నరుగారు ఈ రాజీనామాను అంగీకరించిరి. నేటిదినం మధ్యాహ్నం 3-45 గంటలకు పోలీసు ఇన్స్పెక్టరు జెనరలు, డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు కొంతసేపటికో ఖుహ్రోగారి యింటికివెళ్లి వారినరెస్టు చేసిరి. వారి ఇంటిలో నున్న తుపాకీలు నన్నిటిని కూడ పోలీసువారు స్వాధీనపరచుకొనిరి. పోలీసు ఇన్స్పెక్టరు జెనరలుగారి కార్యాలయము మునకు వీరు తీసుకుపోబడిరి. ఇచ్చటనే ఒక గదిలో వీరు నిర్బంధమునం దుంచబడెదరనియు ఒకటిరెండుదినములలో సుక్కూరుకు తీసికొని పొబడుదురనియు తెలియుచున్నది.

అల్లాబక్సు హత్యకేసులో ప్రధాననిందితుడును, ఇంతవరకు పోలీసువారికి చేజిక్కని దరేష్ అనువాడు మరికొంతమంది అనుచరులతో అరెస్టుచేయబడెను. దరేష్ అనువాడు ఖుహ్రోగారి కార్యదర్శి. పోలీసువారి ఎదుట దరేష్ ఒప్పగిన వాఙ్మూలంపై ఖుహ్రోగారి అరెస్టు జరిగినట్లు తెలియుచున్నది.

ఈ అరెస్టుఫలితంగా సింధు మంత్రివర్గ పరిస్థితులయం దెట్టి మార్పు కలుగదని ఊహింపబడుచున్నది.

అరెస్టులు

ఇది అరెస్టుకాదనియు పోలీసు విచారణకై ఖుహ్రోగారు తీసికొని పోబడిరనియు యునైటెడ్ ప్రెస్ వార్త తెలుపుచున్నది.

మహావ్రతాలంగారి విడుదల

నాగపూరు, సెప్టెంబరు 26: నాగపూరు మెయో ఆస్పత్రిలో చికిత్సపొందుచూ వున్న శ్రీ. శ. మహావ్రతాలంగారు విడుదల చేయబడిరి. వీరు మంగళవారంలోపల ఆంబులెన్సుద్వారా సేవాగ్రామమునకు వెళ్లుచున్నారు. మహాత్మాగాంధీకి యీ వైనాన్ని ఎరుకపర్చారు.

సంభాషణలు భగ్నమైనట్లే

బొంబాయి నిరుత్సాహ, నిరాశామేఘాలు

ఉభయులు జరిపిన ఉత్తరప్రత్యుత్తరాలు ప్రకటింపబడవచ్చును

బొంబాయి, సెప్టెంబరు 27: గాంధీ-జిన్నా సంభాషణలు కొంచెము మించుమించు భగ్నమైనట్లే. ఇవాళ సాయంత్రం సంభాషణలు ముగిసిపోయేట్లున్నవి. గాంధీ-జిన్నాల వుత్తర ప్రత్యుత్తరాలు గూడా అచ్చువేసి పత్రికలవారికి ప్రకటనకు అందజేస్తారనుకొంటున్నారు. ఏదో ఒకవేళ సంఘటన ఏర్పడినా అకస్మాత్తుగా సంభవిస్తే తప్ప ఇంకా రాజీ ఆశ కనిపించటం లేదని ఒక నాయకుడు వాకృపెట్టెడు.

ముక్తసరి సమాధానాలు

"ఓర్పు, ఓర్పు, ఓర్పు"—ఇదే మిమ్మల్ని నేను వేడుకొనేది. అని మహాత్మునితో జిన్నాగారితో గంటన్నర సంప్రదించి బయటకు రావటంతోనే మహాత్ముడు తన్ను చుట్టుముట్టిన పత్రికారచయితలకు విన్నవించాడు. సంభాషణలు విఫలమైనాయని కొన్ని పత్రికలు వ్రాసెనని ఒకవిలేఖరి మహాత్ముని దృష్టికి తేగా "అదుగో-జిన్నాగారు - వారి నడగండి" అని తప్పించుకొని గాంధీజీ తిరిగి బిర్లాభవనానికి నడచి వెళ్లిపోయారు.

రేపు మళ్లీ మేము కలుసుకుంటామన్న మర్మతప్పితే, ఎంతసంటాలుపడ్డా జిన్నాగారి నోటివెంట రెండోమాటేలేదు.

ఇప్పటి ఏర్పాటుప్రకారం మహాత్ముడు సెప్టెంబరు 30 వ తేదీన వర్ధాప్రయాణం పెట్టుకున్నారు.

ఆశ నిరాశేనా!

7 గంటలకు నాయకు లిద్దరు బయటకు వచ్చారు. రేపు 5½ గంటలకు మళ్లీ కలుసుకుంటామని జిన్నాగా రన్నారు. తమకు కొంత ఆశ కనిపిస్తోందనీ, ప్రార్థనసమయంలో సామాన్యంగా గాని, సంప్రదింపులకు ప్రత్యేకంగా పేర్కొంటూగాని ఏదైనా చెప్పవలసిందని ఒక విలేఖరి సూచించగా సామాన్యంగాగాని, ప్రత్యేకంగాగాని నేను ఏమీ చెప్పలేను అని మహాత్ముడు సమాధానం చెప్పాడు.

పత్రికలలో పడ్డవార్తలపు ప్రజలు బంగారుపనుకున్నారని మరోవిలేఖరి అనగా 'చూరిలే ఖంగారెందుకు? మీ కేమన్నా తెలుసా'? అని మహాత్ముడు ముదలించాడు.

నిరాశ: నిరుత్సాహం

గాంధీ - జిన్నాలు పక్షంరోజులుగ సంప్రదించుకుంటున్నారు. సంభాషణలు ఇప్పుడు మంచి పట్టులోకి, క్లిష్టమైన స్థితిలోకి దిగినయి మరి జిన్నాఖ్లా మాట్లాడిన దానివల్ల ఏం కనిపిస్తోందయ్యా అంటే ఎక్కడోమాసిగా నిరాశా నిరుత్సాహమూ సంభాషణలు వాస్తవంగా భగ్నమైపోయాయని అగర్లలో అనుకొనే మాటలూ, పత్రికలలో పడ్డ వార్తలూ ఔనని గాని కాదని గాని బిర్లా భవనంలోవారుగాని, జిన్నా ఇంట్లోవారుగాని అనుమా మిమ మూ చెప్పకుండావున్నారు. సంప్రదింపులు విఫలమైనాయనీ, ఒక టిరెండు రోజుల్లో నాయకు లిద్దరూ ఈ వార్తను మెల్లిగా బయటపెట్టవచ్చుననీ జన్మభూమి పత్రిక వ్రాస్తోంది మళ్లీ రేపు వీరిద్దరూ, కలుసుకోబోతున్నారనే ఆశబక్కటే తప్పితే ఆ వార్తకు విరుద్ధంగా బక్కసిదర్శనంగూడా కనిపించటంలేదు.

అల్లామా అనుతాపం:

ఖాక్సార్ నాయకుడు అల్లామా మష్రూకీ మహాత్మునికీ, భాయిజీ జిన్నాకూ ఈ విధంగా తంతి పంపాడు: "మీ సంప్రదింపుల పరిణామాన్ని గూర్చి విపరీతమైన వార్తలు వ్యాపించినయి. ఇవే నిజమైతే భారత దేశానికి ఇంతకన్న దౌర్భాగ్యం ఇంకొకటి వుండదు. మన దాస్యం, స్థిరరూపం దాలుస్తుంది. ఇంతకన్న విషాదం మరొకటి వుండదు. అందువల్ల అల్లాంటి ప్రకటన చేసే పూర్వం దూరం ఆలోచించవలసిందని నా ప్రార్థన. ఇట్టి క్లిష్ట సమయంలో మీ ఉభయులూ ఒప్పందమైతే మధ్యవర్తిత్వం చెయ్యటానికి నా కెల్లాంటి ఆక్షేపణాలేదు."

లండనులోభారతమిత్రులఆందోళన

గాంధీ-జిన్నా సంభాషణల పరిణామం లండనులోని భారతమిత్రులు నాందోళన పరచినదని యునైటెడ్ ప్రెస్ వార్త చెబుతోంది విజ్ఞులైనవారు సంప్రదింపులు భగ్నమైనాయనే అంటున్నారు. అయితే ఇదమిత్థమని నిర్ణయం తెలియనందువల్ల ఏమి వ్యాఖ్యానించటానికి వెనదీస్తున్నారు. ఊహాగానపరులు మాత్రం తమ చమత్కృతినంతా నేర్పుతో ఒలకబోస్తున్నారు.

బొంబాయి పత్రికల వ్యాకులవార్తలు

గాంధీ-జిన్నా సంప్రదింపుల పరిణామం ఆనుకూలంగా వున్నట్లు కాంగ్రెసు లీగు వర్గాలలో వ్యాకులత వ్యక్తమవుతూన్నట్లు వుదయం చాలా బొంబాయి పత్రికలు ప్రచురించినా యని కూడా మా బొంబాయి విలేఖరి వ్రాస్తున్నాడు.

ఆదినుంచీ సంభాషణల సందర్భంలో ముక్కుచప్పుళ్లు కూడ్చున్న పైజ్ఞ ఆఫ్ ఇండియాకూడా ఇప్పుడు సంపాదకీయం ద్వారా ఇల్లా వ్రాస్తోంది: అభిప్రాయభేదాలు శమనపడుటకు దేశకల్యాణానికి తమ జోస్యాలద్వారా చేయుకూడుస్తున్నారు. వారి నీలివార్తలు ఆధారరహితములని ఆశించెదము. ఒక పరిష్కారానికి వస్తేనేగాని ఇద్దరము విడివడమని ఉభయనాయకులు గావించుకున్న సంకల్పం ఈడేరవలెనని సంభాషాకాంక్షీలు కోరుచునే యుందురుగాక! నాయకుల్ద్దిపైనా మహాభారం వున్నది. భారతభావిభాగ్యమంతా వీరిద్దరి హస్తాలలోనూ వున్నది. వీరిద్దరికీ రాజీ కుదురదూ—అంతకన్న ఘోరమింకొకటి వుండదు. నేటిసాయంత్రి సమావేశ ఫలితముగా ఒక అద్భుత పరివర్తనము కలుగునా?"

బిషప్ వీరసతి అభివందనం:

మహాత్ముని జన్మదినోత్సవాలకు ఇంగ్లండులో బాగా సన్నాహాలు జరుగుతున్నాయని ఒక బొంబాయిపత్రిక లండను విలేఖరి వ్రాస్తున్నాడు. బిషప్ హోంయాల్ పుట్టిన సందర్భంలో 70 రోజులుగ ప్రాయోపవేశం చేసి వీరస్వర్గ మలంకరించిన మడ్విస్వనీ భార్య ఈ విధంగా మహాత్ముని అభినందిస్తోంది. "నువ్వడితే ఓరిమిగలిగి ఎన్ని కష్టాలనైనా ఎదుర్కోగలుగుతాడో అతనికి విజయం తథ్యమని నా భర్త చెబుతూ వుండేవాడు. మహాత్ముడు తన సిద్ధాంతాలను ఎన్ని కష్టాలనుచ్చినా అపూర్వమైన ఓర్పుతో అంటిపెట్టుకొని వున్నాడు. భారతదేశం ఇంకా కష్టాలు ఎదుర్కోవలసివున్నది. స్వాతంత్ర్య ప్రియులందరికీ అతడు ఆదర్శపురుషుడు. అతడు చిరంజీవియై మనవలెననీ, అతని జన్మదినోత్సవాల్లో అభినందించే భాగ్యం ఇంకా ఇంకా నాకు కలుగుతుందనీ ఆశిస్తున్నాను."

అంధ్రరాష్ట్ర రైతుసంఘం తంతి:

మహాత్మునికీ, జిన్నాకూ ఈ విధంగా తంతి వెళ్లింది: "అంధ్రరాష్ట్ర రైతుసంఘంవారు 11 జిల్లాలయందున్న 2200 గ్రామాల ప్రజలతో 1,20,000 సభ్య సంపదతో మీనాంట బట్టలమై యుండగలమని బాస చేయుచున్నాము."

సంప్రదింపులు ఫలప్రదమౌగాక!

పూనా, సెప్టెంబరు 24: బొంబాయి ముస్లిం విద్యార్థి 19 వ సమావేశంలో గాంధీ-జిన్నా సంప్రదింపులగూర్చి ప్రస్తావింపబడెను. హిందూ-ముస్లిం సమస్యా పరిష్కారానికి నాయకు లిరువురూ గావించుచున్న ప్రయత్నములు జయవంతమగుగాకయని ఆశించుచూ పలువురు నాయకులు ప్రసంగించిరి. (పి. ప్రెస్.)

నాజీ యుద్ధాపరాధులు

తటస్థదేశాలలో తలదాచుకొననివ్వము

చర్చిల్ ప్రధాని ప్రకటన

లండన్, సెప్టెంబరు 26: నాజీ యుద్ధాపరాధులు తటస్థదేశములలో తలదాచుకొనకుండ చేయుటకు బ్రిటిష్ ప్రభుత్వమువారు తాము చేయగలిగినదంతయు చేయ కృతనిశ్చయులై యున్నారని నేడు కామన్సుసభలో ప్రధాని చర్చిల్‌గారు ప్రకటించిరి.

హిట్లరు ఏదైన ఒక తటస్థదేశమునకు తప్పించుకొని పోగలిగిన యెడల మిత్రమండలివారు చేయగలిగిన దేమియు లేదని మిత్రమండలి యుద్ధాపరాధుల కమిషను అధ్యక్షుని కారోపింపబడిన ప్రకటనవిషయమై ప్రశ్నింపగా ప్రధాని ఈ ప్రకటన గావించెను. "ఇందు విషయమై అనేకతటస్థదేశములవారు యిదివరకే సంతృప్తికరములగు ప్రకటనలు గావించియున్నారు. ఈ యుద్ధాపరాధులు తప్పించుకొని పోకుండ నాగరిక దేశములవారు చేయదగిన సర్వప్రయత్నములు చేయుట మా ఉద్దేశ్యము" అని ప్రధానామాత్యుడు ప్రకటించెను.



అమెరికా ఎలెక్షను గాలిదుమారం

రూజ్‌వెల్టు ఆరోపణలకు డ్యూయీ సమాధానం

ఓకాహోహోనగరం, సెప్టెంబరు 25: అమెరికా అధ్యక్షస్థానానికి రూజ్‌వెల్టుతో పోటీ చేస్తున్నారు. బ్లాకన్ అభ్యర్థి థామస్ డ్యూయీ ఇవాళ బ్రాడ్‌కాస్టులో చెప్పాడు: రూజ్‌వెల్టుగారు తమ ప్రసంగంలో మా సెత్తిన చాలా అభాండాలు వేశారు. ఈ సందర్భంలో సత్యాన్వేషణ నేను చెయ్యవలచుకున్నాను. పెరల్ హార్బరుపై జపానువాడు దెబ్బతీసేసరికి మన రక్షణ అంతదిగ్భ్రమగొలిపే స్థితియందుండటానికి రూజ్‌వెల్టు ప్రభుత్వమే కారణం. అంతే తప్ప నేను గూడా 4 అభాండాలు వారికెత్తిన విసరి, ఆయన చేసినతప్పే చెయ్యదలచుకోలేదు. నేను సామ్యాలకు నియంతల గ్రంథాలనుంచి ఎత్తి ఉదాహరించను. అమెరికాను నేనెన్నడూ విభజించను. ఈ విషయాలన్నీ మా ప్రతిపక్షులకే వదిలేస్తాను. హిట్లరు గోబెల్సు పేర్లను తెచ్చి ప్రజాస్వామ్యపునాదుల కదలించి నా ప్రత్యర్థి బిట్టుక విశ్వాసాన్నంతా ఏకరవుపెట్టాడు. మేము అబద్ధాల కోరులమనీ, మోసగాళ్లమనీ చెప్పజూచాడు. అమెరికా రక్షణలను యుక్తమైన స్థితిలో వుంచక రూజ్‌వెల్టు ఎన్నో జీవాలను కదవరంగానికి బలిచేశాడు. అందుకుమటుకు అమెరికా ప్రజల విశ్వాసాన్ని చూరగొనవలచుకుంటే అతనికి సాధ్యమయ్యే వ్యవహారంకాదు.

ఫిలిప్పు పుదంతం: కామన్సులో ప్రశ్న

లండన్, సెప్టెంబరు 26: విదేశాంగవ్యవహారాల సహాయ కార్యదర్శి జార్జి హాల్‌గారు సర్ జాన్ వార్డ్లా మిల్నెగారికి వ్రాతపూర్వకమైన సమాధానమిస్తూ ఫిలిప్పువారు బ్రిటిషువారి కంపుష్టుడని బ్రిటిషుప్రభుత్వం అనలేదని కాబోలు వాషింగ్టన్‌లోని బ్రిటిషురాయబారి ప్రకటించారనీ వార్తా బ్రిటిషు వర్గాలద్వారా ఎంతమాత్రం బయటికి పొక్కలేదనీ భారతీయ సైనికుడు ప్రతివాదును స్వచ్ఛంద సేవకుడనీ వారిసేవకు హృదయపూర్వకమైన జోహారు లొనర్చుచున్నామనీ చెప్పారు.

జర్మన్ ప్రజల ఘోరప్రతిఘటన

జర్మనీ భవిష్యత్తు: ప్రభువులసభలో చర్చ

మరొకయుద్ధానికి నాజీసేనానులు ఎత్తుమానంవేస్తున్నారని క్రాన్బోరన్ ప్రభువు సూచన

లండన్, సెప్టెంబర్ 26: యుద్ధానంతరం జర్మనీని ఏవిధంగా అదుపాజ్ఞలలో వుంచాలనే విషయాన్ని గురించి ప్రభువుల సభలో చర్చ జరిగింది.

హిట్లర్ పతనం సంభవించకుండా జర్మను ప్రజలు ఇప్పటికీ ఘోరాతిఘోరంగా ప్రతిఘటన సాగిస్తున్నారనీ, గత 20 సంవత్సరాలలో జర్మనీజరిపిన అత్యాచారాలలో జర్మను ప్రజలు కూడా భాగస్థులేనని అభివేశ శాఖామంత్రి క్రాన్బోర్న్ ప్రభువు చర్చకు సమాధానం ఇస్తూ తెలియజేశారు.

వాన్‌సిట్టార్టు ప్రభువు చర్చను ప్రారంభించాడు. ప్రముఖ రాజ్యాలు మాకేగాకుండా, మిత్రరాజ్యాలన్నీ యుద్ధానంతరం జర్మనీని ఆక్రమించుకోవడం అవసరమని వాన్‌సిట్టార్టు ప్రభువు సూచించాడు. జర్మనీ అహంకారభావాన్ని వదలిపెట్టాలనీ, ఇతర రాజ్యాలపట్ల జర్మనీ సమర్థవంతగా ప్రవర్తించేటట్లు చేయడానికి యిదే ఉత్తమ మార్గమనీకూడా వాన్‌సిట్టార్టు ప్రభువు అన్నాడు. యుద్ధానంతరం జర్మనీని ఆక్రమించుకోవడంలో ఫ్రెంచివారికీ, పోలిషువారికి కూడా భాగం వుండాలని వాన్‌సిట్టార్టు వాదించాడు.

జర్మనీని నాశనంచేసే ఉద్దేశం తమకు లేదని ప్రకటిస్తూ మార్షల్ స్టాలిన్, హిట్లర్ ప్రభుత్వానికి జర్మన్ ప్రజానీకానికి సుస్థిరమైన శత్రుత్వాన్ని వివరించాడనీ, ఆ వివరణను జాగ్రత్తగ తాము పరిశీలించడం అవసరమనీ చిరెస్టర్ బిషప్ ప్రసంగించాడు. రష్యాను నాశనంచేయడం ఎంత దుస్సాధ్యమో, జర్మనీని నాశనంచేయడంకూడా అంతే దుస్సాధ్యమనికూడా స్టాలిన్ చెప్పినమాటలను చిచెస్టర్ బిషప్ జ్ఞప్తికితెచ్చాడు.

శాంతిసమావేశంలో ఈ ప్రశ్నకాన్ని, ఉద్యోగాన్ని బట్టి నిర్ణయించకూడదనీ, జర్మనీని ఆక్రమించుకోవడం అవసరమనీ లార్డు స్ట్రాబోర్గ్ తెలియజేశాడు.

జర్మనీని ఆక్రమించుకోవడంలో అపోహ, అవిశ్వాసం పనికిరానని పెర్త్ ప్రభువు ఉపన్యసించాడు:

ఈ చర్చకు సమాధానంఇస్తూ క్రాన్బోరన్ ప్రభువు ఇలా తెలియజేశాడు.

జర్మనీ ఆక్రమణ విషయమై బ్రిటన్, అమెరికా, రష్యాలు ప్రధాన బాధ్యతను నిర్వహించవలసి వస్తుంది. ఐనప్పటికీ ప్రస్తుతం జర్మనీతో పోరాడుతున్న మిగతా రాజ్యాలకు కూడా జర్మనీ ఆక్రమణలో భాగం వుండాలనే అంశంపట్ల బ్రిటిషు ప్రభుత్వం సానుభూతిని చూపుతుంది.

జర్మనీ ఆక్రమణలో ప్రతి మిత్రరాజ్యం పాల్గొనడం ఆచరణీయమైన విషయంకాదు. నాజీ ఆక్రమణ కారణంగా ఛిన్నాభిన్నమైపోయిన రాజ్యాలు తమ గృహాన్ని తాము చక్కబెట్టుకోవలసి వుంటుంది. గత 20 లేక 30 సంవత్సరాలలో జర్మనీ జరిపిన సన్నాహానికీ, నేటాలకూ జర్మన్ ప్రజలపై కూడా బాధ్యత వున్నది. హిట్లర్ అధికార స్వీకారానికి జర్మన్ ప్రజలు కూడా అంగీకరించారు యుద్ధాలపై జరిగిన కొన్ని అత్యాచారాలకు జర్మన్ ప్రజలు కూడ ఊతి ఇచ్చారు. హిట్లర్‌కు అధికారంలో వుండడానికి జర్మన్ ప్రజలు ఇప్పటికీ ఘోరప్రతిఘటన సాగిస్తున్నారు. ఇప్పటికీ పతనావస్థలోవున్న జర్మన్ సైనికశాఖ రాబోవు యుద్ధంలో విజయం సాధనసమగ్రం జరుగుతున్నది. జర్మన్ ప్రజలు ఈ కొత్తవాయుధాలపట్టాను అనుసరించడానికి ఆధారంలేదు అందువల్ల జర్మనీ ఇక మరొక యుద్ధం ప్రకటించడానికి సిద్ధపడకుండా చేయాలి."

జర్మనీకి శాంతిషరతులు

త్వరలో మిత్రరాజ్య ప్రతినిధుల ఒడంబడిక

వాషింగ్టన్, సెప్టెంబరు 25: యుద్ధానంతరం జర్మనీకి ఇవ్వవలసిన సంధిషరతుల విషయమై మిత్రరాజ్య ఉన్నతాధికారులు త్వరలో ఒక ఒడంబడిక చేసుకోబోతున్నారని అమెరికను విదేశాంగ మంత్రి కార్డెల్ హుల్ ఈరోజు పత్రికాప్రతినిధుల సమావేశంలో ప్రకటించాడు.

జర్మనీని వ్యవసాయ దేశంగా మార్చివేయాలని అమెరికన్ కోశాధికారి మంత్రి మార్గెంథో చేసిన సూచనవల్ల రూజ్‌వెల్టు మంత్రిమండలిలో భేదాభిప్రాయం వస్తుందటకదా అని ఒకవిలేఖరి ప్రశ్నించగా ప్రస్తుతం ఆ విషయమై ప్రసంగించినందువల్ల ప్రయోజనం వుండబోదని హుల్ అన్నాడు.

డంబర్టన్‌ఓక్స్ సభ

భావిశాంతి రక్షణ సంస్థ విషయమై డంబర్టన్ ఓక్స్‌లో జరిగిన సమావేశాన్ని గురించి ప్రశ్నించగా, యింకా ఇదమిత్థమనే నిర్ణయానికి ఏ రాజ్యము రాలేదని ప్రధాని చర్చిల్ తెలియజేశాడు. ఏదైనా నిర్ణయం జరగగానే అన్ని రాజ్యాలకూ తెలియజేయడమవుతుందనికూడా చర్చిల్ అన్నాడు.

చిన్న మొత్తములను మిగులపెట్టు క్రమపద్ధతి

ప్రతివారికి విజ్ఞప్తి
మీ ధనమును దాచిపెట్టవద్దు
ఖర్చు చేయవద్దు
అయితే
మీరు కున్న బిడ్డలకున్ను భవిష్యత్తుకున్ను
మిగుల్చుకొనుడు.

మీ ధనమును వృద్ధిపరచును

ప్రతి		మీకు వచ్చునది
రు	10 కు	రు. 15
,,	50 ,,	75
,,	100 ,,	150
,,	500 ,,	750
,,	1,000 ,,	1,500
,,	5,000 ,,	7,500

దీనికి రాబడిపన్ను లేదు.

ఇవుదే కొనుడు
నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లు.

దొరకు చోట్లు:
అధికారపొందిన ఏజంట్లవద్ద, పోస్టాఫీసులు, సేవింగ్సుబ్యాంకులు. వీనికి సంవత్సరానకు 100 కి 4-1/6 వంతున వడ్డీ లభించును.
ఉదా:—ప్రస్తుతం 15 రు. యీ పద్ధతిలో పెట్టి కొనినయెడల సరిగ్గా ఇరవయేండ్లకు రు. 5,000.

ప్రకటన

శ్రీ ఆంజనేయ రైసుమిల్లు కంపెనీ

ఆఫీసు వి॥ గో॥ తాళ్లకు మేనేజరు అయిన జాస్తి సుబ్బారావు గారిసంతకముతో 1/ని కెం. గల్గిన బ్యాంకు రసీదు సుడివాడలో ఆంధ్రబ్యాంకు స్టేషన్‌మయంగా మైనరోడ్డుమీద 26-6 44 తేదీని జారిపోయింది. సదరు రసీదు దొరికినవారు యిప్పించగలందులకు ప్రార్థిస్తాము. దురుద్దేశముతో దానిని వుపయోగించిన కంపెనీవారుగాని జాస్తి సుబ్బారావుగాని యెట్టి బాధ్యతలు కాగలవి యింద్రమూలముగా తెలియపర్చడమైనది. యీ ప్రకటన 7 7-44 తేదిన ఆంధ్రపత్రికలో ప్రకటించబడినది

జాస్తి సుబ్బారావు.

నోటీసులు

మద్రాసు కార్పొరేషను, రెవిన్యూ డిపార్టుమెంటు

ట్రిప్లికేన్, 38 వ డివిజనులో ఆస్థులు కలిగియున్న మద్రాసు సిటీ రేటు పేయర్లకు యిందుమూలమున తెలియపర్చునదేమనగా, యీ డివిజనుకు సంబంధించిన ఆస్తిపన్ను రసీదులు కొన్ని టాక్స్ కలెక్టరు పోగొట్టుకున్నాడు. 1/1943-44, 2/43-44, 1/1944-45 రసీదు ఫారములలోని దూప్లికేటు రసీదులు 12 మొదలు 1555 వరకు వరుసనెంబర్లలో యీ డివిజన్ టాక్స్ కలెక్టరుకు యివ్వబడుచున్నవి. పోయిన రసీదులను తీసికొని యెవరైన పన్నులను వచ్చినయెడల అట్టివారికి పన్నులు చెల్లింపగల్గిన రేటు పేయర్లకు హెచ్చరిక చేయడమైనది కార్పొరేషనువారు అట్టి మొత్తములు సక్రమముగా నన్నట్లు అంగీకరింపరు. అటువంటి అనధికారు లెవరైన వచ్చినయెడ వారిని వెంటనే పోలీసువారికి అప్పగించి, సదరు సమాచారము దిగువసంతకము చేసిన వారికి తెలియపరచగోరెదము.

రిపన్ బిల్డింగ్స్, 25-9-1944. | జే. పి. ఎల్. మెనాయ్, కమీషనరు.

శ్రీకాకుళం సబ్ జడ్జి కోర్టులో
O. S. 2/43 I. A. 443/44

(వాది) పిటిషనరు:— పచ్చిగొళ్ల సుబ్బారావు.

(ప్రతివాదులు) కౌ॥ పిటిషనర్లు:— ఆల్లిక శాంతమ్మ, అధికార్ల రామాతమ్మ, మాణెం చిట్టెమ్మ, గోపిశెట్టి చిన్నమ్మ బాపిశెట్టి కృష్ణవేణమ్మ.

పై నెంబరు దావాలో తే 30-6-43 దీని జారీకాబడిన ప్రిలిమినరీ డిక్రీపై ఫైనల్ డిక్రి జారీచేయించమని కోరుచూ యీ పిటిషను దాఖలు కాబడినది. సదరు పిటిషను నోటీసు నిమిత్తం తే 6-10-44 దీన్ వాయిదా అయియున్నది. గనక ఆ తేదీని 10 గంటలకు పై కోర్టులో హాజరై మీపనల అక్షేపణలు తెలుపుకోవలెనని యిందు మూలముగా తెలియజేయడమైనది.

సి. వి. శాస్త్రి,
పిటిషనరు తరపు ప్లీడరు

శ్రీకాకుళం సబు జడ్జి కోర్టులో
బెజవాడ డి॥ ము॥ కోర్టు O. S. 192/29
యీ కోర్టు ... ... E. P. 56/14

వాది:-యనమండ్ర లక్ష్మీనర్సింహం పంతులు

ప్రతివాది:-యత్తా అప్పలస్వామి

ఈ నెంబరు వాదికి ప్రతివాది యిస్వవలసిన డిక్రీ పయికం వగైరాలు వసూలు ని॥ ప్రతివాది తా॥ స్తిరాస్తి అనగా విశాఖపట్నం జిల్లా నర్సన్నపేట సబు రిజిస్ట్రారు వారి యిల్కా తిరాకు యెయ్యేస్తేమను నరి రాయిపాడుగ్రామంలో యున్న ప్రతివాదికిన్ని శ్రీకాకుళం సబు జడ్జీకోర్టు ఫయిలు O. S. 6/38 రు డిక్రీ ప్రకారం 3-వ ప్రతివాదికిన్ని జాయంటుగా అనుభవము జరుగుచున్న తూ॥ పు॥ సుమారు 60 గజములున్నూ పు॥ దక్షి॥ సుమారు 100 గజములున్నూ గల స్థలములోవున్న యింజను యిళ్లు వగైరాలలో 3 ప్రతివాదియగు యత్తా చిన్నయ్య 1/5 వంతు గాక ప్రతివాది తా॥ 4/5 వంతు 6-11 44 తేదీన పగలు 11 గంటలు లగాయతూ సాయింత్రం అయిదుగంటలవర్కు వేలం కాబడును. గాన వేలంవారు సదరు వేలం తేదీని కోర్టుకు హాజరయి వేలంలో పాడుకోవచ్చును.

వెంట్రప్రగడ సూర్యారావు పంతులు
వాది వకీలు, శ్రీకాకుళం.

WELDERS
for CALCIUM CARBIDE
Welding rods, flux, etc. Send your order to THE I. B. C., HYDERABAD, DN.

బహుమానము పిలాంబుడేలైన నరే 4 5 మాసములుగా పరిచిపోయినవో "ఆంధ్రప్రవర్తిని" వాడిన తప్పక 24 గంటలో గుణము కన్పించును. రెచ్చపుచేయుట. బరీదు రు 2/8. నూతన వికోదమునకు "పర్వత" కాశ్మీరము రు. 3-0-0. తాత్కాలికము రు. 1-8-0 తపాలాఖర్చులు వేరే.
Kaviraj R. CHAKRAVORTHY,
Bhoanipore Calcutta.
Stockists:-Appah & Co., Esplanade, Madras.

గంటల పంచాంగం

తారణ సం॥ ఆశ్వయుజ శు॥ ఏ కాదశి
1944 సం॥ సెప్టెం 28 గురువారం
సూ॥ ఏ గం 8.15 శ్రవ సా 7-26 వర్జ్యం రా 11-15 మొ 12-45 శు॥ ద్వాదశి సెప్టెంబరు 29 శుక్రవారం
సూ॥ ద్వా సా 6-8 ధని సా 6.4 వర్జ్యం రా 12 52 మొ 2 22 శు.

ఆంధ్రపత్రిక

తారణ సం॥ ఆశ్వయుజ శు॥ ఏకాదశి గురువారము

జలగండాలు

గత 20 తేది రాత్రి 12 గంటలప్పుడు, కారంచేటినుంచి జాగర్లమూడికి పోతూ కొమ్మమూరు కాలువ (బకింగ్‌హాం కెనాలు)లో ఒక ప్రయాణికుల పడవ తలకిందులైనట్టు గుంటూరుజిల్లా మేజస్ట్రీటు గారు ప్రకటించారు. ఏ కారణం చేత పడవ తల్లకిందయిందో, ఎంతమందికి ప్రాణనష్టం జరిగిందో ఆ యీ వివరాలేవీ సదరు ప్రకటనలో లేవు. పొన్నూరు మేజస్ట్రేటు గారు విచారణ చేస్తున్నారని మాత్రం పై ప్రకటన చెబుతూవుంది. అనధికార వర్గాలద్వారా మా విలేఖరులు సేకరించిన వార్తలను బట్టి నర్సాయపాలెంవద్ద 23 శవాలు తేలినవనీ, ఇతరత్రా మరి 8 శవాలు బయటపడినవనీ, మొత్తం 31 రు ఈ ప్రమాదంవల్ల ప్రాణాలు కోల్పోయినట్టు తెలుస్తున్నది. సమగ్రమైన విచారణ జరిగిన మీదట గాని ఇంకెందరో దుర్మరణానికి లోనైనారో రూఢిగా బయటపడదు. ఆంధ్రపరగణాలో నదులలోనూ, కాలువలలోనూ స్టీముబోటీలు, రహదారిబోట్లు తరుచూ తగిలి దెబ్బలుతూవుంటమూ, తద్వారా అనేకమందికి హఠాన్మరణం సంభవించటమూ అటనట జరుగుతూనే వున్నది. గోదావరి, కృష్ణా, పెన్నా నదుల్లో ఇదివర కిట్టి జలగండాలనేకం జరిగినట్టు విన్నాము అందులో, ప్రస్తుతం సామాన్యపౌరజనానికి రైలు ప్రయాణం, బస్సు ప్రయాణం దుర్ఘటమైన హేతువునుబట్టి, పడవ ప్రయాణానికి ఎక్కువ ప్రాముఖ్యం వచ్చివుండటం సహజం. కాని, అందుకు తగినట్టు అధికారులు ఆకస్మిక జలప్రమాదాలు సంభవించకుండా తగిన కట్టుబాట్లు చేసినట్టు మాత్రం కనుపించదు. మోటారు బస్సు మోస్తరుగానే, ముఖ్యంగా మనుష్యుల నెక్కించుకునే పడవల విషయంలో కొన్ని నిబంధనలను విధించడం అవసరం. పడవలు శిథిలమై పోకుండా, మనుష్యుల నెక్కించుకొని ప్రయాణించటానికి యోగ్యమైన స్థితిలో వున్నదీ లేనిదీ అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ వుండాలి. ఏ యే పడవకు ఎంతెంత బరువు ఎక్కించవలసింది నిర్ణయించి, ఆ బరువును ఎంతమాత్రం అతిక్రమించకుండా వుండేట్టు చూడాలి. బస్సులు మోస్తరుగా పడవలు నడిపేవాళ్లనుకూడా సుశిక్షితులైనవాళ్లనే నియమించాలి వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేనప్పుడుగాని, నదులలో ఆటుపోటు వల్ల ప్రమాదాన్ని ఆశంకించినప్పుడుగాని పడవ ప్రయాణం నిషేధించబడాలి. ఇందుకుగాను ప్రత్యేకసిబ్బంది అవసరమైనట్లయితే, దానిని నియమించటానికి ప్రభుత్వంవారు వెనుకాడరాదు.

ఆనకట్టలమీదనుంచి నదులు దాటడంలో కూడా ప్రజలు కప్పుడప్పుడు జలగండాలు తప్పటం లేదు. ఈ నెల 19-వ తేది నెల్లూరువద్ద పెన్నానది ఆనకట్టమీద పదిమంది స్త్రీలు నడుస్తూ కొట్టుకుని పోయినారు. అదృష్టవశాత్తు తొమ్మండుగురు మాత్రం రక్షించబడినట్టున్నూ, ఒక్కరు మరణించినట్టు తెలుస్తున్నది. నదిలోకి కొత్తనీరు వస్తుందని తెలియటానికి అవకాశం వున్నప్పుడు, ముందుగానే ప్రయాణికుల రాకపోకలను నిషేధించినట్లయితే ఇలాటిప్రమాదాలను వారించవచ్చు. స్థానికాధికారులీ విషయమై తగిన జాగరూకత పుచ్చుకున్నారో లేదో తెలియదు. ఏమైనా, ఈ రెండు ప్రమాదాలను గురించి సమగ్రమైన విచారణ జరిపి, సాధ్యమైనంతవరకు ఇకముందిట్టి విపత్తులు వాటిల్లకుండా తగుమైన కట్టుదిట్టాలు చేయవలసిందిగా ప్రభుత్వంవారిని కోరుతున్నాము.

తిరుపతి యాత్రికుల వసతులు

తిరుపతి దేవస్థానం కమిషనరుగారు కమిటీ వారికి సమర్పించిన గత వత్సరపు పరిపాలనా నివేదికనుబట్టి, లోగడ సంవత్సరాల్లో కంటె నిరుడు ఎక్కువమంది యాత్రికులు స్వామివారిని సేవించినట్టున్నూ, దేవస్థానానికి అధికంగా ఆదాయం వచ్చినట్టున్నూ తెలుస్తున్నది. జీవితపు ఖర్చులు పెరిగి రైలు ప్రయాణం సంకటంగా పరిణమించిన ఈ రోజుల్లో నే ప్రజ లెక్కువ యాత్ర సేవాపరాయణులై వుండటం విశేషమని చెప్పవచ్చు. యాత్రికుల సంఖ్య ఏటేటా అధిక మౌతున్నప్పుడు, తదనుగుణంగా యాత్రికుల నివాస సౌకర్యాలను గాని, ఆరోగ్యవసతులనుగాని అభివృద్ధిచెయ్యడం చాలా అవసరం. గతసాలు ఆయ వ్యయపట్టికలో సత్రములకూ, ఆరోగ్యవసతులు వగైరాకు రు 2.87 లక్షలు అంచనా వేయబడినప్పటికీ, వస్తుసామగ్రి లభించకపనులు నిలుపుదల చేయబడినట్టు కమిషనరుగారి నివేదిక తెలుపుతున్నది. సంవత్సరం పొడుగూతా నానాప్రదేశాలనుంచి లక్షలాది ప్రజలు తిరుపతి యాత్రను సేవిస్తూ వుంటారు కాబట్టిన్నీ, బహుజన సమ్మర్దంవల్ల అచ్చట అనారోగ్య పరిస్థితులు చెలరేగకుండా చూడటం ముఖ్యం కాబట్టిన్నీ, ఈ యుద్ధపురోజుల్లో సైరం, ప్రభుత్వం వారియాత్రాస్థలాల సౌకర్యాలను గురించి శ్రద్ధ వహించి, అందుకు కావలసిన వస్తువులను సాధ్యమైనంతవరకు సరఫరా చేయడం అవసరం.

కొండపైన దేవస్థానం చుట్టూతా ఏర్పడివుండే పురాతనపు కట్టడాలవల్లనూ, అపరిశుద్ధమైన సందుగొందుల వల్లనూ, తరుచు మలేరియా మొదలైన జాడ్యాలకాప్రదేశం ఆకరమై వుంటున్నది. అవసరమైతే దేవస్థానం వారు ప్రైవేటు ఇండ్లవారికి పరిహారమిచ్చి అయినా, ఆ యిండ్లను కొనివేసి, ఆరోగ్య వసతులు గల భవనాలనునిర్మించి, అపరిశుద్ధతనూ అనారోగ్యాన్నీ తొలగించడం అపేక్షణీయము.

బ్రిటిష్ ప్రజాజీవిత అభయహస్త ప్రణాళిక

బెవిరిడ్జివిధాన మనుసరించి ప్రభుత్వ శ్వేతపత్రము

లండను, సెప్టెంబరు 26 : బ్రిటిషు ప్రజాజీవితమునకొక అభయహస్త ప్రణాళికను సంగ్రహము : జనహితభయహస్తముగా బ్రిటిష్ ప్రభుత్వము నేడు ప్రకటించింది—ప్రభుత్వ సంకల్పవిధానమును క్రోడీకరిస్తూ ప్రభుత్వ శ్వేతపత్రంగా యిది ప్రకటింపబడినది. ఇదివరలో బెవిరిడ్జిగారు తయారుచేసి యుండిన ప్రణాళికనే యిది అనుసరించి యున్నది. కాని బెవిరిడ్జిగారి పథకంలోని కొన్ని అంశములు మార్పుచేయబడినవి.

ఈ యుద్ధసమయంలో ప్రజా సామాన్యముయొక్క క్షేమమునకై ధనికులందరునూ ఏ విధంగా త్యాగంచేయుచున్నారో, యుద్ధానంతర శాంతిదినములలో కూడా అదేప్రకారముగా జాతీయ సమష్టి శ్రేయమునకై త్యాగము చేయవలెనని ఇంగ్లాండు ప్రభుత్వం కోరుతోంది. ఇప్పుడు నిర్ణయింపబడిన యీ అభయహస్త ప్రణాళికద్వారా, నిరుద్యోగులు, నిరాధారులు దేశంలో ఉండకూడదు. ఇది ఒక విధమైన భీమా పద్ధతి— ఈ భీమా విధానము ప్రభుత్వమువారిచే నిర్వహింపబడుతూ ఉంటుంది ఇందుకొరకై ఒక డిపార్టుమెంటు ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడును. ప్రతిఊరిలోను దానికి సంబంధించిన ఆఫీసులు ఉంటాయి. ఈ వ్యవహారశాఖను (ప్రజాభయశాఖను) సోషల్ సెక్యూరిటీ శాఖా మంత్రి అనేపేరుతో ఒక అమాత్యుడు నియమింపబడును.

ఇప్పుడు ఏ ఆఫీసులో నైనా, ఏ కార్ఖానాలో నైనా ఏ యజమాని వద్దనైనా పనిచేయుచున్నట్టి ప్రతివాడునూ, తన కుటుంబ జీవితభయమునకై ప్రతివారము కొంత పైకం చెల్లిస్తూ ఉండాలి.

ప్రజలందరినీ ఆరు వర్గాలుగా యీ ప్రణాళికలో విభజించారు (1) నవుకరీచేసి జీవించేవాళ్ళు (2) ఇతర విధాలుగా ఆర్జించేవాళ్ళు (3) ఇల్లాండ్రు (4) కష్టపడునట్టివయస్సులో ఉండిన్నీ ద్రవ్యార్జనలేని తదితరులు (5) బిడ్డలు (6) కష్టపడి పనిచేయగల వయస్సుదాటిన వృద్ధులు. ఇప్పుడు నిర్మింపబడిన ఈజీవితాభయ ప్రణాళిక అన్ని రకాలవారికి ఆధారభూతమైయున్నది. ధనికుడు మొదలుకొని దాసదాసీజనులవరకు అందరూ యీజీవితాభయ ప్రణాళిక యొక్క లాభప్రయోజనములు పొందవచ్చును.

1945 సం॥ నుంచి 1975 సం॥ వచ్చేసరికి యీ ప్రణాళిక ప్రకారంగా ప్రభుత్వానికి ఆయవ్యయములు సరిసమానమై యీప్రజాజీవితాభయవిధానం స్వయం సమర్థంగా ఉంటుందని అంచనా వేయబడింది 1975 సం॥ నాటికి ప్రభుత్వానికి యీ ప్రణాళికమూలంగా 8310 లక్షల పౌండ్ల ఖర్చు పాలీనా అవుతుంది.

బ్రిటిషువారు వైదొలగే వరకూ

లూయీ ఫిషర్ స్థిరాభిప్రాయం

న్యూయార్కు, సెప్టెంబరు 25 : వాషింగ్టనులోని బ్రిటిషు రాయబారవర్గానికి సలహాదారుగా వుంటున్న ఫ్రెడరిక్ పకుల్‌తో జరిపిన ఒకరేడియో చర్చలో లూయీ ఫిషరు గంభీరంగా ఇలా ప్రకటించాడు: "తమకు స్వాతంత్ర్యప్రదానం చేసే విషయంలో భారతీయులకు బ్రిటను మీద బొత్తిగా నమ్మకమే లేదు. క్రిప్సు సూచనలు బ్రిటిషువారి వంశాచార పద్ధతికి ఒక మారురూపమే. ఇండియాలో బ్రిటిషువారనుసరిస్తున్న పద్ధతి 'విభజించి పాలించడమే' బ్రిటిషువారు వైదొలగిపోయేవరకూ ఇండియాలో ఏకత్వం ఏర్పడదు కల్ల. పరస్పర సమాధానాలతో వారంతా కలిసికట్టయి, నూతన రాజ్యాంగ చట్టనిర్మాణానికి సమష్టిగా వారు ప్రయత్నించడానికూడా అంతవరకూ సాగేపనికాదు. అయితే, బ్రిటిషువారు తమ సామ్రాజ్యాన్ని విచ్ఛిన్నంచేసుకొని పోవడానికి సమ్మతించడం లేదు."

ఫ్రెడరిక్ గారు ఇలా అన్నారు: "నేడు భారతీయులు ప్రదర్శిస్తున్న వైఖరి అంతా మేము వైదొలగిపోతామనే వారు గట్టిగా విశ్వసిస్తున్నట్లు చాటుతున్నారు. క్రిప్సు సూచనలు భారతీయ స్వాతంత్ర్యాన్ని సుసాధ్యం చేయడానికి చిత్తశుద్ధితో చేసిన ప్రయత్నమే కాని వేరు గాదు. స్వాతంత్ర్య ప్రదానం చేయడం బ్రిటిషు సామ్రాజ్యాన్ని విచ్ఛిన్నం చేయడం ఎంతమాత్రమూ కాదు."

రడోల్ఫు హౌస్ నిర్బంధం

లండను, సెప్టెంబరు 26 : బ్రిటను తన వాయునిమానంపై వచ్చినహిట్లరు డిప్యూటీ రడోల్ఫు హౌస్ 1941 సంవత్సరంనుండి బ్రిటిషు చార్‌కాంపునందు నిర్బంధము నందున్నాడని నేటివరకు కామన్సుసభలో యుద్ధశాఖ మంత్రి సర్. జేమ్సు గ్రిగ్ గారు ప్రశ్నోత్తర సమయంలో చెప్పిరి. ఇతనికి ఒక వైర్‌లెస్ సెట్ ఇవ్వబడినదనియు విశేషరేడియోవార్తలు వినుటకుకూడ సౌకర్యము కలుగజేయబడెననియు వీరు చెప్పిరి.

చర్చిలు తనపదవి నుండి విరమింపడు

రాబోవు వసంతకాలములో పార్లమెంటుకు ఎన్నికలు

లండన్, సెప్టెంబరు 25 : ఇదివరలో డెయిలీ హెరాల్డు పత్రిక సోషలిస్టు రాజకీయ విలేఖరిగా నుండి: ట్టియు, ఇప్పుడు సండే ఎక్స్‌ప్రెస్ రాజకీయ వ్యాఖ్యాతగా నున్నట్టి మారిస్ జెబ్ గారిట్లు వ్రాయుచున్నారు: చర్చిలు స్థానే ప్రధానామాత్యుడుగా నుండదగిన మరియొకనిని చూచుసమస్య ప్రాధాన్యము తగ్గినదని గ్రహింపబడుచున్నది. యుద్ధం ముగియగానే చర్చిలు విరమించుకొనునని తలపబడుటచే యుద్ధానంతరము జరుగు ప్రధాన ఎన్నికలలో టోరీలకు విజయము కలిగించుటకు మరియొక ప్రముఖునిచూచు టవసరమయ్యెను. తన పదవినుండి విరమించుకొను ధోరణిలో చర్చిలుగారు లేకపోవుటచే ఆయన తరువాతి ప్రధానిగా నుండదగినవానిని సావకాశముగా చూచుకొనవచ్చును.

రాబోవు మంగళవారం ప్రారంభమగు పార్లమెంటుసభ శాంతికి సంబంధించిన ప్రధాన సమస్యల నెదుర్కొనవలసి యుండును. కాని అన్నిటికంటె జనరల్ ఎలెక్షను ప్రధానతమమైనదిగా నుండును. ఈ ఎన్నికలు రాబోవు వసంతకాలములో జరుగునని చాలమంది తలచుచున్నారు. ఎన్నికలు యే తారీఖున జరుగునో నిశ్చితముగా చెప్ప వీలులేదు. రాబోవు ఎన్నికలలో లేబర్ పార్టీ స్వతంత్ర పార్టీగా పోటీ చేయుననుట నిస్సంశయము. రాబోవు డిసెంబరు మాసములో జరుగనున్న లేబర్ పార్టీ మహాసభ కార్యకర్గమువారి నిర్ణయమును ఆమోదించును. (ఎ. ప్ర. వి.)

అరబ్ రాజ్యాల సమావేశం

ఈజిప్టు ప్రధాని నహాస్‌పాషా బ్రాడ్‌కాస్ట్

కైరో, సెప్టెంబరు 25: ఈజిప్టు, ఇరాక్, సిరియా, లెబనాన్, ట్రాన్స్‌జోర్డాన్ ప్రధానులు సంప్రదింపులు ప్రారంభించారు. 5 అరబ్ రాజ్యాల భావి సంబంధాలకి సన్నిహిత సామరస్యానికి ఇవి చాలా ముఖ్యమైనవని ఈ ప్రధానులంతా అభిప్రాయపడుచున్నారు.

అలెగ్జాండ్రియావద్ద ఫరూక్ విశ్వవిద్యాలయంలో రేపు ఆఖరు సమావేశం జరుగుతుంది.

సాది అరేబియా, యెమెన్ రాలేదు ఇంకా వారు రావచ్చునని నహాస్‌పాషా చెప్పాడు. ఇవాళ టి ఆనంతరం కార్యక్రమాన్ని గూర్చి చర్చించటానికి కాన్సిలు చాంబరకు సర్వులు ప్రధానులు వెళ్లారు. వీరంతా ఒక వాకిటొక్కటానికి సమాధానానికి రావచ్చునని నుకుంటున్నారు. ఈసమావేశసందర్భంలో ఈజిప్టుప్రధాని నహాస్‌పాషా ఈక్రింది బ్రాడ్‌కాస్టు చేశాడు: "పశ్చిమము ఎంతత్వరితంగా మారుతున్నాయో మనం చూస్తున్నాం. అరబ్ మధ్యప్రాచ్య రాజ్యాలు ఏకీభావం కలిగి ఒక్కతాటి మీదనిలచినట్లయితే మళ్లీ ఒక జెనుసు వెలగగవు. న్యాయధర్మాల విజయానికి వాటిపజా స్వామ్యభావం సువ్యక్తమే. ముందు ఎన్నో అశ్చర్యకర సంఘటనలూ, సమస్యలూ ఉత్పన్నంగా వచ్చు. మనం వెనకపడరాదు. అరబ్ జాతోదయం అరబ్ రాజ్యాలకే గాక విశ్వకల్యాణానికి దోహదం కావాలి. మధ్యప్రాచ్యరాజ్యాలెంత ముఖ్యమైనవో యుద్ధం రుజువుచేసింది. అరబ్ రాజ్యాల సమాఖ్య తొలిఘట్టం దాటినది. ఇప్పుడు రెండవఘట్టం చేరాం. మనం ఒకసంఘంగా ఏర్పడాలి. మూడోఘట్టం అరబ్ కాంగ్రెసుసమావేశం.

పోలిష్ సర్వసేనాని బర్తరపు

లండన్, సెప్టెంబరు 23 : పోలిష్ సేనల సర్వసేనాని జనరలు సోస్నోస్కీగారిని బర్తరపుచేయాలని పోలిష్ మంత్రివర్గం ఏకగ్రీవంగా ఒక తీర్మానం ఆమోదించెను. క్యాబినెటుసిపార్సును ప్రధాని యంమికోలాజిక్ గారు అధ్యక్షునకు తెలియజేశారు. అధ్యక్షుని నిర్ణయం నిరీక్షింపబడుచున్నది. లండనులోని పోలిష్ క్యాబినెటులో డెమోక్రాటిక్ పక్షానికి, జాతీయ పక్షానికి, చాలాకాలంగా విభేదాలు ఉంటున్నవి. డెమోక్రాటిక్ పక్షం వారు రస్యాసహకారం అభిమానించేవారు. ఈ పార్టీకి ప్రధాని మికోలాజిక్ గారు నాయకుడు.

రెండో పక్షం వారు రస్యాకట్టి పొకర్యా చూపరాదని వాదించేవారనన్నీ యీ పక్షానికి జనరలు సోస్నోస్కీ గారు నాయకుడుగా నెంచబడినందున యిప్పుడు బర్తరపు చేయబడుటకు సిఫార్సు జరిగిన దని రాయిటరు విలేఖరి తెలుపుచున్నాడు. (రాయిటర్)

కర్నూలు జిల్లాబోర్డు ఆదాయం వృద్ధికావాలి

బోర్డు సమావేశంలో పరిపాలన నివేదికపై చర్చ

కర్నూలు, సెప్టెంబరు 24 : మదరాసు విద్యాశాఖాధికారి అనంతపురంలో నున్న కళాశాలలో దత్తమండలమునుండి వచ్చు విద్యార్థులను చేర్చుకొన్నపిదప యితర విద్యార్థులను చేర్చుకొనునట్లు సదరు కళాశాల ప్రిన్సిపాలుకు ఉత్తరువు లివ్వవలసిన దని నిన్నటిదినం రావుబహదూరు బి. సి. శేషారెడ్డిగారి అధ్యక్షతనుజరిగిన కర్నూలు జిల్లాబోర్డు మీటింగులో ఒక తీర్మానము ఆమోదింపబడెను.

1943-44 సంవత్సరపు పరిపాలన నివేదికలో సంవత్సర ప్రారంభమునందు జిల్లాబోర్డులో నిలువ రూ 2,12,649 ఉండెననియు, సంవత్సరములో ఆదాయము రూ 12,93,991 లనియు, మొత్తములో రూ 13,82,183 ఖర్చుపోగా సంవత్సరాంతములో రూ 1,21,457 నిలువయుండునట్లు తెలుపబడెను.

జిల్లాబోర్డుయొక్క ఆదాయము స్వల్పముగను అభివృద్ధికరముగా లేదనియు, జిల్లాబోర్డు పెనుకపడియుండగా తరుచుగా క్షామములకు మరికాటకములకు మరికావలసియున్నందువల్ల ప్రజారోగ్యకరమైన పాటికి యెక్కువ ఖర్చు చేయవలసి యున్నందున విద్యావిషయములో యెక్కువ ఖర్చుచేయవలసి యున్నను వీలుగాకయున్నదనియు, ఆదాయము యెక్కువచేయుటకు మార్గములు కనబడనందున లోటు కలుగకుండ ప్రభుత్వము ప్రత్యేక అవకాశాలు చూపించవలయునని యు తెలుపబడెను.

ప్రాథమికవిద్య

ప్రాథమిక విద్యావిషయమై రిపోర్టులో తెలుపబడిన ప్రకారము జిల్లాబోర్డు అధీనముక్రింద బాలురకు 544 పాఠశాలలను, బాలికలకు 27 నుటీలో 27,838 బాలురు, మరియు 15,291 బాలికలు శిక్షణబొందుచున్నారనియు వీరికి కర్చీదు యిచ్చు అధ్యాపకులు 1167 మంది యున్నారనియు, గత సంవత్సరములో వీరికి రూ 3,26,227/- వేతనములు యివ్వబడినదనియు ప్రతి యొక ఉపాధ్యాయునికి సగటున సంవత్సరములో రూ 279/- యివ్వబడినట్లు చూపింపబడెను.

ప్రాథమికవిద్యాపన్నువల్ల రు 95,573 వచ్చుచున్నదనియు, యెడ్యుకేషన్ చట్టము 37 సెక్షను ప్రకారము వచ్చు ఆదాయము రూ 2, 79, 974 లనియు, జిల్లాబోర్డు జనరల్ ఫండునుండి యిచ్చు రూ 36050 లతోకలిపి ఈ శాఖకు మొత్తం ఆదాయము రూ 4, 12, 334 లనియు, ఇందుకొరకు వ్యయము రూ 3, 92, 454 పోగా, ప్రతియొక విద్యార్థికి సాధారణ రూ 10-4-0 ఖర్చు చేయుచున్నట్లును యింతకుముందు సంవత్సరము ప్రతివిద్యార్థికి సరాసరి ఖర్చు రూ 9-13-0 లనియు తెలుపబడెను.

మాధ్యమిక విద్యావిషయమై రిపోర్టులో జిల్లాబోర్డు అధీనమునందు 5 ఉన్నతి పాఠశాలలు, 2 మిడిల్ స్కూల్సు నన్నవనియు వీటిలో అన్నిటిలో 1428 విద్యార్థులు చదువుచుండినవనియు యిందులో 62 బాలికలు కలరనియు, గత స్కూలు ఫైనలు పరీక్షలకు 84 విద్యార్థులు పంపబడగా 45 కృతార్థులైనట్లును, గత సంవత్సరములో హైస్కూలులలో మాత్రము 32 విద్యార్థులకు 6 గురి ప్రాయిసు ఆదాయమున సదరు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాబోవు సంవత్సరములో యెక్కువ ఫలితములు వచ్చునట్లు చూడవలసినదని అతనికి తెలియజేయబడినదనియు, యీ పాఠశాలలన్నిటిలోను మొత్తం 95 ఉపాధ్యాయులనియు, మొత్తం రూ 87,011 ఖర్చు చేయబడుచున్నదనియు గత సంవత్సరముకంటే రూ 2424 తక్కువ ఖర్చు అయినదని తెలుపబడెను.

ప్రజారోగ్యము

ప్రజారోగ్య విషయమై రిపోర్టులో గత సంవత్సరము జిల్లాలో మలేరియా, కాలరా, మసూచికము యెక్కువగా వ్యాపించియుండెననియు, కలరా 147 గ్రామాలలో వ్యాపించి 2048 సోకి 989 చనిపోయినట్లు తెలుపబడెను.

కలెక్టరు విమర్శ

పై నివేదికపై జిల్లాకలెక్టరు తమ విమర్శన వ్రాయుచు జిల్లాలోనున్న రోడ్లు సంతృప్తికరముగా నున్నప్పటికిన్ని కర్నూలు ఆత్మకూరురోడ్డు చాల అధ్వాన్న స్థితిలో నున్నదనియు తెలిపి,

ప్రజారోగ్యవిషయమై కలెక్టరుగారి రిపోర్టులో మసూచికమువల్ల ముందు సంవత్సరము 14 మంది చనిపోయియుండగా 1943-44 లో 558 మంది చనిపోయిరనియు యీ విషయమై ప్రత్యేకవివరణ గావింపవలసి యున్నదనియు సూచించిరి.

విద్యావిషయమై వ్రాయుచు 7 పాఠశాలలలో 2 మాత్రం స్వయంపోషకముగా నున్నవనియు, విద్యార్థులకు వైద్య పరీక్ష గత సంవత్సరపు మాదిరే చేయించవలదనియు, కంభం హైస్కూలు ఫలితములు అసంతృప్తికరముగానే యున్నదనియు తెలిపిరి.

ఆంధ్రమహిళా సభ

దసరా వుత్సవాలు

చెన్నపురి, సెప్టెంబరు 27 : చెన్నపురి ఆంధ్ర మహిళాసభ దసరావుత్సవాలు 23 తేదీ మైలాపూరు కలయవాణి పిక్చర్స్ ఆవరణలో శ్రీ పిఠాపురం మహారాజావారు ఆరంభించారు ఆనాడు శ్రీ కాశీనాథుని నాగేశ్వరామయమ్మగారు అన్నదానం, శ్రీ పప్పు కామాక్షమ్మగారు వస్త్రదానంజరిపారు. అనుదినమూ అయిదు రోజులుగాను ఉదయం సహస్రనామ పూజలు అన్నదానాలుసాయంత్రం పిల్లల నృత్యతాద్యభినయాలు జయప్రదంగాజరుగుతున్నయి. స్త్రీ పురుషులు తీర్థప్రజలవలె తండోపతండాలుగావచ్చి ప్రదర్శనాలు చూచిపోతున్నారు.

రెండవరోజు ప్రదర్శనాలకు, శ్రీమతి అరుర్తి భాస్కరమ్మగారూ, మూడవరోజు శ్రీమతి అమ్ముస్వామినాథన్ అధ్యక్షత వహించారు. రెండోరోజున స్త్రీలు మహిళాసంఘాలను గూర్చి శ్రీ మామిడిపూడి వెంకమ్మగారు ప్రసంగించారు. ఒకనాడు వక్తృత్వమును, వ్యాసరచనమును మరొకనాడు సంగీతమును, యింకొకనాడు భరతనాట్యమును పోటీలు జరిగినవి. మూడవనాడు శాకుంతలమునుండి ఇంగ్లీషులో మహిళాసభ విద్యార్థినులు చక్కని నాటకం ప్రదర్శించారు. శ్రీమతి దుర్గాబాయిగారు కార్యక్రమమునందు చాలా కృషి చేయుచున్నారు.

బియ్యంతోపాటు మినుగులు

మదరాసులో అక్టోబరు 1 వ తేదీ నుండి బియ్యంరేషను పక్కడకొంటారో అక్కడనే నెల కొకపడి మినుగులు గాని తత్త్యుల్యమగు మినప్పప్పుగాని ప్రతిగృహస్థుకి లభించే ఏర్పాటులు చేయబడును. చిల్లరవ్యాపారస్థులదగ్గర సరకు మిగిలితే, ఆఖరువారంలో మరికొంత విక్రయింతురు అని అధికారులు ప్రకటించుచున్నారు.

డా॥ అంబేద్కరుగారు

జస్టిసుపార్టీ లోపాలెత్తి చూపుట

మదరాసు, సెప్టెంబరు 25 : పి. బాలసుబ్రహ్మణ్యంగారు (సండే అబ్జర్వరు పత్రికా సంపాదకులు) నిన్నమధ్యాహ్నం డా॥ అంబేద్కరుగారికి కానిమరా హోటలులో విందుచేసినపుడు అంబేద్కరుగారు జస్టిసుపార్టీ పతనంగూర్చి ప్రసంగించుచు, యిట్లుదెలిపిరి. ఇరువదేండ్లు ప్రభుత్వాధికారం కలిగియుండిన రాజకీయపార్టీ 1937 లో అధోగతి పాలగుటకు కారణం, ఆ పార్టీవారు బ్రాహ్మణులను ద్వేషించుచునే వారి ననుసరించుట యొకటి. బ్రాహ్మణులవలెనే బామాలు పాగాలు పెట్టుకొని, ఉద్యోగాలకయి ఆశపడి ఉద్యోగాలు కాగానే, బ్రాహ్మణేతర సంఘాన్ని మరచిపోయేవారు. పైగా బ్రాహ్మణవర్గంతో ఏ విధంగా తమకు భిన్నత్వంగలదో ఎందుకు ప్రతికూలంగానున్నారో సామాన్యజనులకు స్పష్టంగా బోధచేయలేదు

ఎల్లప్పుడు
ఆర్.సి. మిస్కీ యింగువ
వాడుడు. అది యింగువలలో శ్రేష్ఠమైనది. పదార్థములను చక్కబరచి రక్షమును వృద్ధిచేయును.

ఫోర్టూనా డైమండ్ ధావన్
చెన్నై వజ్రములు
ఉన్నతమైన తయారింపు
యిన్వెంటర్స్:
చెన్నై రాధాకృష్ణన్ & కంపెనీ,
పెద్దబజారు, తిరువిదానపల్లి.

DIAMOND READY DYERS
Dye your clothes at home at cheap cost in eleven fast and shining colours. Sold every where. Agents wanted at all important towns.
DIAMOND SOAP CO. Bombay No 4

కుష్ఠు
ఒక మంత్రి ప్రశంస

ఆనరబుల్ పండిట్ గోదానరిస్ మిశ్రా
M.A.B.T. బిహార్ మంత్రి.
కటకం, 29-11-43.

తూర్పుగోదావరిజిల్లాలోని గోపాలపురములో శ్రీ రెడ్డి & కంపెనీవారు కుష్ఠువ్యాధికి తగు చికిత్స చేయుచున్నారని నేను యింతకు మూలముగా వినియున్నాను. లోగడ నాకు తెలిసిన స్త్రీలోగి యొకతె కుష్ఠువ్యాధికి వారి చికిత్సపొంది రెండుమాసముల కాలములోనే విశేషగుణమును పొందెను. ఆమె యింకను వారి చికిత్సపొందుచున్నది. ఆమె పొందుచున్న అభివృద్ధినిబట్టిచూడగా ఆనతి కాలములో సంపూర్ణారోగ్యమును బడయగలదని నేను నమ్ముచున్నాను. మానవకోటికి నాయంకర శత్రువైన కుష్ఠువ్యాధిని నిర్మూలించుచున్న శ్రీ రెడ్డి & కోవారు ప్రజల అభినందనములకు పాత్రులు. వారి చికిత్సా విధానము డాక్టర్లవల్ల పర్యవేక్షింపబడియున్నది.
(సం.) గో. మిశ్రా,
మినిష్టర్,
హైనాన్సు, ఎడ్యుకేషన్, రెవెన్యూ డెవలప్‌మెంటు & పబ్లిసిటీ.

బొల్లి, సెగ, సవాయిలకు
కూడాగ్యారంటీ చికిత్స.
క్యాటలాగు ఉచితము.
REDDY & CO., (Regd.)
GOPALAPURAM,
East Godavary, TANUKU,

ఘనసారపంచదిని
ఎరుపు, పసిమి, తెలుపుగల శనగ, మూర్రపుమంచి, శ్రీలంకనువ్యాపారులకు వక్రాయురం, అనుపానమునకు పంచదినిఅత్రుదపహారెట్టు రు2-8. పోస్టేజి రు0-10-0.
పి. శి. ఏ. అండు కంపెనీ,
ఆయుర్వేద సమాజం, పెరిదేవి, నెల్లూరుజిల్లా.

ప్రజలు కోరు చౌకబేరము
పత్రి చీట్ల పేకలు
ప్రజలు కోండమే కాదు...వారికి అవసరంగూడ. వారు తప్పకుండ తీసుకుంటారు. మీరు వాటిని ప్రజలకు అమ్మకపోతే, మరియొకరు అమ్ముతారు. అందువల్ల పత్రి చీట్ల పేకలను యెందుకు స్టాకులో పెట్టుకొనగూడదు.
గవర్నమెంటు కంట్రోలు ధరలు

కింగ్ 1551 బ్రాండు	పేక 1-కి	రు. 2 0 0
సూపర్ 1441 ,,	,, ,,	రు. 1 10 0
కింగ్స్ 1661 ,,	,, ,,	రు. 1 8 0
కింగ్ 815 ,,	,, ,,	రు. 1 0 0

ఇంకా అనేక యితర రకాలు కలవు.
సోల్ యిండియాకు సోల్ యేజంట్లు:
విజయ కార్పొరేషన్, లక్ష్మి బిల్డింగు,
సర్ ఫిరోజిషా మెహతారోడ్, బొంబాయి.
లోకల్ యేజంట్లు:
విజయ కార్పొరేషన్,
117, ఆర్మీనియన్ వీధి, జి. టి. మదరాసు.
కోచిన్ యేజంట్లు:
ఓరియంటల్ స్టోర్స్,
మట్టంచెరి, కొచ్చిన్.
కోయంబత్తూరు యేజంట్లు:
నేషనల్ కెమికల్ & యిండస్ట్రీస్,
కొచ్చిన్‌హౌస్, కాస్టుస్ట్రీటు, కోయంబత్తూరు.
బెంగుళూరు యేజంట్లు:
ఓవర్‌సీస్ ట్రేడింగ్ కార్పొరేషన్,
83, కబాన్ పాలయం, బెంగుళూరు సిటీ.

కావలెను

విమానపరీక్షణ డైరెక్టరేట్ జనరల్ యొక్క సివిల్ రిపేర్ ఆర్డనెన్సు శేషనులో విమానములు, యింజనుల మరమ్మతు, ఓవర్‌హాలు పనులయందు ప్రత్యేకముగా ట్రెయినింగు పొందుటకు టెక్నిషియనులు అర్హులగుటగా కావలయున్నారు.

విమానపరీక్షణ, డైరెక్టరేట్ జనరల్ యొక్క ప్రత్యేక ట్రెయినింగు సెంటరులందు, ట్రెయినింగునకు. ఫిట్టర్, యెలెక్ట్రిషియను, టిన్, కాపర్‌స్మిత్, టర్నరు, మెషినిస్టు పనులయందు యెస్సు-లేబర్ డిపార్టుమెంటు 3 వ గ్రేడు టెక్నిషియనులు తీసికొనబడుదురు.

లేబర్ డిపార్టుమెంటు 3 వ గ్రేడు ట్రెయినీలకు సమానమైన స్టాండర్డుకు వచ్చి, యింజనీరింగ్ వర్కుషాపులో 2 సంవత్సరముల స్వానభవమున్న మెకానిక్కులు గూడ సెలక్షనుకు, మరియు ట్రెయినింగుకు అర్హులగుదురు.

ట్రెయినింగుకాలములో స్టయిపెండు రు 40/- మొదలు రు 45/- వరకు యివ్వబడును. ప్రత్యేకవసతి అలవెన్సు, లేక దానికిబదులు ట్రావెలింగు అలవెన్సు బొంబాయిలోను, పూనాలోను నెలకు రు 7-8-0 ల వంతున యివ్వబడును. డైరెక్టరేట్-జనరల్ ఎయిర్ క్రాఫ్ట్ స్పెషల్ ట్రెయినింగు సెంటర్లలో ట్రెయినింగు కాలపరిమితి రెండు మొదలు మూడు నెలలవరకు వుండును.

నిర్ణయించిన పరీక్ష ప్యాసయినతరువాత, ఎయిర్ క్రాఫ్ట్, డైరెక్టరేట్ జనరల్ యొక్క సివిల్ రిపేర్ ఆర్డనెన్సు శేషనుక్రింద ఒక రిపేరుయూనిటుకు గాని, ఫ్యాక్టరీకి గాని టెక్నిషియనులు పంపబడుదురు. జీతము రోజుకు రు 2-8 మొదలు రు 3/- వరకున్ను మాసగాలు కొద్దిగరల అలవెన్సున్ను యివ్వబడును.

యూనిటులో గాని ఫ్యాక్టరీలో గాని మంచిరీతిని పనిచేసినంతే స్థానపరము సంపాదించిన తరువాత, పీస్ రేటు పనివారుగా జీతము రు 3/- మొదలు రు 5/-ల వరకు యెస్కలేటరు జీతమునకు అర్హులగుదురు.

పంబనే దిగువ అడ్రసుకు దరఖాస్తులు పంపుడు.
చైర్మన్,
నేషనల్ సర్వీస్ లేబర్ ట్రిబ్యునల్,
"సుందర్ మహల్" రెట్రంచ్ పోస్టు, మదరాసు.

తిరుమల తిరుపతి దేవస్థానకమిటీ
పరిపాలన నివేదిక

తిరుపతి, సెప్టెంబరు 24: నిన్నటిదినము తిరుపతి దేవస్థానకమిటీ అధ్యక్షులు శ్రీ వారణాసి రఘునాథరెడ్డిగారి అధ్యక్షత క్రింద తిరుమలలో జరిగెను. అందులో దేవస్థాన కమిషనర్ దివాన్ బహదూర్ బండి శ్రీ హరిరావునాయుడుగారిచే సమర్పింపబడిన దేవస్థాన పరిపాలన నివేదిక చర్చింపబడి కొన్ని మార్పులతో అంగీకరింపబడెను.

పరిపాలన నివేదికలోని ముఖ్యాంశము లీదినమున పొందుపరుపబడినవి. ఈ ఫసలీలో రాబడి రు. 31, 83,934-8-2. ఖర్చులు రు. 30,28,947-14-9. గడచిన సంవత్సరములో యాత్రీకులు అనేకులు వచ్చియుండిరి. అందువల్ల తిరుమల దేవాలయములో ఆదాయము కూడ యెక్కువైనది. ఒక్క తిరుమల దేవాలయము యొక్క రాబడి రు. 10,07,212/- తిరుపతి ప్రాచ్య విద్యాపరిషత్తుకుగాను రు. 20,848-11-6 ఖర్చు చేయబడెను.

తిరుమలకు వేసియుండు రోడ్డుకు ప్రతి సంవత్సరమును రిపేర్లకుగాను అధిక ఖర్చులు దేవస్థానమువారు భరింపవలసియున్నది. కొన ప్రభుత్వమువారు (రోలు) విధించుటకు కోరబడెను. చంద్రగిరినుండి తిరుమలకు రోడ్డుపని జరుగుచున్నది.

గత సంవత్సరము బడ్జెట్టులో, తిరుమలలో ఆరోగ్యవసతులకుగాను, సత్రములకు ఖర్చులకుగాను 2 87 లక్షలు రూపాయలు అంచనా వేయబడినవి. కాని వస్తువులు దొరకనందువల్ల పనులు నిలుపబడినవి. తిరుమలకు సంవత్సరమంతయు యాత్రీకులు వచ్చుచుండుటవల్ల ఆరోగ్యవసతులు చేయవలసిన బాధ్యత దేవస్థానంవారికి ఉన్నది. అందుచే ప్రభుత్వమువారు దేవస్థానమువారికి సిమెంటు అధికముగా సప్లయి చేయవలసినదిగా కోరబడెను.

ఎస్టేట్లలోకూడ పన్నువసూలు చేయుట తృప్తికరంగానున్నది. అధికపంటలు పండించుటకుగాను దేవస్థానమువారు, ప్రభుత్వమువారిని రైతులను కొన్ని సలహాలిచ్చుటకు కోరియున్నారు.

తిరుపతి మునిసిపాలిటీవారికి విద్యుచ్ఛక్తి దేవస్థానమువారు సప్లయిచేయుచున్నారు. ఎలక్ట్రిక్ బల్బులు, దీపపు విషయమై ఇబ్బందియున్నందున మునిసిపాలిటీవారు 200 లైట్లను బల్బులు సప్లయి చేయవలసినదని కోరిరి. కాని ఈదినము జరిగిన సమావేశములో తమ కాంట్రాక్టు ప్రకారం 403 దీపములకున్ను బల్బులు సప్లయిచేయుటకు వీలున్నదని దేవస్థానం కమిటీవారు తీర్మానించిరి.

గరుడోత్సవము

ఈదినము తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వాములవారి గరుడోత్సవము ఎప్పటివలె అతి వైభవముతో జరిగినది. (స్వ. వి.)

నెల్లూరుజిల్లాలో బియ్యం విక్రయ నియమములు

నెల్లూరు, సెప్టెంబరు 24: నెల్లూరుజిల్లా కలెక్టరుగారు ఈ క్రింది ఉత్తర్వును, ఇండియా రక్షణచట్టముక్రింద ప్రకటించిరి.

ఎవ్వరుగాని కలెక్టరుయొక్క స్టాటిస్టికల్ అసిస్టెంటుగారి ఉత్తర్వులేనిది ఎవ్వరికిని వస్త్రముగాని, బియ్యమునుగాని, నెల్లూరు, కోవూరు ఇతర తాలూకాలలోను అమ్మగూడదు ఇతరచోట్లకు ఎగుమతి చేయగూడదు.

పై ఉత్తర్వు తే 19-9-1944 నుండి 31-1-1945 వరకు అమలులో నుండును

రేలంగి పంచాయతీబోర్డుపై డిక్రీ

రేలంగి, సెప్టెంబరు 24: రేలంగి కొప్పు రస్తులు శ్రీ పిడపాటి వెంకట్రావుగారు, రేలంగి పంచాయతీ బోర్డుపై తన సైకిలును చట్ట విరుద్ధముగా డిమాండు నోటీసుగాని, వారంటు అమలు జరుపకముగాని జరగకుండా పన్నుకొరకు జప్తు చేసినందాని తెచ్చిన దావాలో తగుకు డిక్రీప్రకారము సబుకోర్టు వారు రేలంగి పంచాయతీబోర్డుపై రూ. 35/-డిక్రీ యిచ్చియుండిరి.

సదరు డిక్రీపై రేలంగి పంచాయతీబోర్డు వారు ఏలూరు జిల్లా కోర్టులో అప్పీలు చేయగా, జిల్లా కోర్టువారు పంచాయతీ బోర్డువారి అప్పీలు కొట్టివేస్తూ, అప్పీలు కోర్టు ఖర్చులుకూడా సదరు వెంకట్రావుగారికి ఇచ్చుకోవలసినదిగా డిక్రీ యిచ్చిరి. (స్వ. వి)

చేబ్రోలు చేనేత పారిశ్రామికుల సమ్మె

నిడుబ్రోలు, సెప్టెంబరు 24: చేబ్రోలు ఖద్దరు చేనేతపారిశ్రామికుల సమ్మె శాంతియుతంగా సాగుచుంది. స్థానిక చేనేత పారిశ్రామిక సంఘ కార్యదర్శి శ్రీ గట్టు బాబుకోటయ్యగారు చీరాల కంట్రోలు ఆఫీసుగారిని దర్శించి, చేనేత పారిశ్రామికులకు పనులు కార్డులు కల్పించిన యిబ్బందులను గూర్చి విన్నవించిరి. కంట్రోలు ఆఫీసుగారు యీ సెలాఖరులో చేబ్రోలుకు విచ్చేసి, అన్ని విషయములు విచారించెదనని చెప్పిరి.

కొమ్మమూరు కాలువలో బోటు ప్రమాదము
జిల్లామేజస్ట్రేటు ప్రకటన

గుంటూరు, సెప్టెంబరు 23: గుంటూరు జిల్లా మేజస్ట్రేటు యీ క్రింది ప్రకటన గావించిరి:—

20 తే రాత్రి 12 గం వేళ కొమ్మమూరు కాలువలో బోటు ప్రమాదం జరిగినది. నాగార్జునసాగరికి పోవుచున్న బోటు ఒకటి తలక్రిందులై పడిపోయింది. కొంత మంది చనిపోయిరి. పొన్నూరు మేజస్ట్రేటుగారు యీవిషయమై విచారించుచున్నారు.

మీ పత్రికాపఠనేచ్ఛకు అనధికారవార్తల వల్ల 23 శవములు వరసాయపాల్యాలో తేల్చినట్లును, మరి 8 శవములు కొన్ని ప్రాంతముల యితరులకు చిక్కినట్లును తెలియుచున్నది.

మొత్తము 31 గురు చనిపోయినట్లు తెలియుచున్నది.

పొన్నూరు పోలీసులవిచారణ

పొన్నూరు, సెప్టెంబరు 23: చేబ్రోలు నరసాయపాలెం మధ్య నడుచుచుయాత్రీకుల పడవ గత 20 తే రాత్రి విపరీత గాలివల్ల మునిగిపోయినది. పొన్నూరు పోలీసువారు విచారణ సలుపగ పడవలో ప్రయాణం 80 మంది వరకు ప్రయాణీకులు వున్నట్లును యిప్పటికి 26 శవములు బయటపడినట్లును యింకా కొంత మంది శవములు అందుబొరకలేదనియు తెలిసినది.

[ఈ ప్రమాదమునకు సంబంధించిన ప్రధానవార్త ఆంధ్రపత్రికలో 24 వ తేదిన ప్రకటిపబడినది] స్వ. వి.

ఆంధ్రమహాసభ
కార్యవర్గ సమావేశము
సభ్యులకు విజ్ఞప్తి

గుంటూరు, సెప్టెంబరు 25: ఆంధ్రమహాసభ సంయుక్త కార్యదర్శి శ్రీ జి. వి. పున్నయ్యశాస్త్రిగారిట్లు వ్రాయుచున్నారు:

ఆంధ్రమహాసభ గౌరవాధ్యక్షులు సర్. విజయగారు 30-9-44 న, మహాసభ కార్యవర్గ సమావేశమును మద్రాసులో జరుపుటకు ఆజ్ఞాపించిరి. సభ్యులకు నోటీసులు పంపబడినవి. ఈ సభ చాలా ప్రాముఖ్యమైనది. ఆంధ్రమహాసభవారి మెమోరాండమునకు మద్రాసుప్రభుత్వ మొసగిన సమాధానము, దానిపై తిరుపతితీర్మానము, ఇకముందు జరుపవలసిన కార్యవిధానమును గురించి ఆలోచించుట యీ సభయందు ప్రాముఖ్యముగా విచారించబడును.

నాగార్జున కొండయందలి ప్రాచీన స్తూపములు, అక్కడనుంచి కలకత్తాకు తీసుకొనిపోవుటకు నిర్ణయించిన ఆర్కియాలాజికల్ శాఖవారి యత్నమును అరికట్టుట, గోదావరిపుష్కరము నివేదిక, ఇండియన్ మెడికల్ స్కూలు మూసివేయుట గురించి కూడా ఆలోచించబడును. సభ్యులు సభకు తప్పక దయచేయవలెనని కోరుచున్నాము.

బిచ్చగాండ్ర వసతులకు
3 వేల రూపాయలు
రాజమండ్రి మునిసిపాలిటీ తీర్మానం

రాజమహేంద్రవరము, సెప్టెంబరు 24: నిన్న సాయంకాలం చేర్మెను శ్రీ సోమిన కామేశ్వరరావుగారి అధ్యక్షతను జరిగిన రాజమండ్రి మునిసిపలిటీసమావేశములో పట్టణములోని ముష్టివాండ్ర సౌకర్యార్థము వసతులు ఏర్పాటుచేయుటకుగాను కొన్నిసార్లు వారు మూడు వేల రూపాయలను శాంక్షను చేసిరి. మునిసిపల్ బోర్డు పనులలో డబ్బు లేదనియు, వచ్చే బడ్జెట్టువరకు యీవిషయమును నిలుపుదల చేయుమనియు మునిసిపల్ కమీషనరుగారు సభికులను కోరిరి. అధికసంఖ్యాకులు వారిసలహాను తోసిరాజనిరి.

అద్యుత రామయ్య పూజాపుపులో నున్న ఫ్లైఓవర్ షేరు పెట్టును మారిస్ రెడ్డిపాలెములోకి గాని, యింకొక ఓపెనింగులోకి గాని మార్చుటకు సభగారు తీర్మానించిరి. తగిన డిపెనులు లేనందున, ఫ్లైఓవర్ కేటరకు తీర్మానమును నిలుపుదల చేయుమని కమీషనరుగారు హెచ్చరించిరి. కాని అధిక సంఖ్యాకులు వీరి సలహాను అంగీకరించలేదు. స్వ. వి.

రివాల్వరు దొంగతనము

బెజవాడ, సెప్టెంబరు 25: బెజవాడ ఎక్సైజు అసిస్టెంటు ఇన్‌స్పెక్టరుగా పనిచేస్తున్న సత్తిరాజుగారి వద్ద 8 దినముల క్రితం కొంగలుపడి 5 సంవత్సరాల బాలకుల ఒక రివాల్వరు, సుమారు రూ 250/- విలువగల కరము, చీరలు దొంగిలింపబడినట్లు బెజవాడ పోలీసువారు 8 పోస్టు చేసిరి. ఈ విషయమై పోలీసువారు దర్యాప్తు చేస్తున్నారు.

ఆంధ్రరాష్ట్ర పత్రికా సంపాదకుల స్థాయిసంఘ సమావేశం

రాజమండ్రి, సెప్టెంబరు 24: అక్టోబరు 2 తే మధ్యాహ్నం 2 గం. బెజవాడ విద్యాజ్ఞాన సమాజం హాలులో ప్రెసంఘం స్థాయి సంఘం అవసర సమావేశం జరుగును.
స్వ. వి.

ఆంధ్రరాష్ట్ర
ధాన్యం వుత్పత్తిదార్లసభ
అక్టోబరు 14 వ తేదీన
నిడుబ్రోలులో జరుగును

నిడుబ్రోలు, సెప్టెంబరు 24: ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ ప్రధాన కార్యదర్శి ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు:—

ఆంధ్రరాష్ట్ర ధాన్యం వుత్పత్తిదార సభ 14-10-44 వ తేదీన నిడుబ్రోలులో సభ ప్రథమ థియేటరులో జరుగును. తూర్పుగోదావరిజిల్లా రైతునాయకులు, మద్రాసు అసెంబ్లీ సభ్యులు అయిన శ్రీ మారిన సుబ్బారావుగారు అధ్యక్షత వహిస్తారు. శ్రీమతి భారతీదేవరంగాగారు ప్రారంభోత్సవం జరుపుతారు. రాష్ట్రంలో ధాన్యం కమాండింగు, ధరలనిర్ణయము మొదలైన విషయములలో రైతులపక్షం కల్గుచున్న కష్టనష్టాలనుగురించి చర్చించుటకు, యిటీవల ప్రభుత్వం ప్రకటించిన గ్రైన్ కంట్రోలుఆర్డరు యెడల రైతుల శ్రేయోదృష్టితో ఖచ్చితంగా ప్రకటించుటకు యీ సభ ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం (రిజిస్టర్డు)వారిచే ఏర్పాటు చేయబడింది. సభకు సంబంధించిన ఏర్పాట్లు చురుకుగా జరుగుచున్నాయి. లోగడ ప్రకటించిన ప్రకారం కొన్ని యిబ్బందుల వల్ల తెనాలిలోగాని, మోడుకూరులోగాని సభజరుప వీలుపడలేదు. కనుక రైతులంతా ధాన్యం సేకరణవిషయంలో తమకు కల్గుచున్న యిబ్బందులను పోగొట్టుకోడానికి, తమ ధాన్యానికి సరియైన, న్యాయమైన క్రమమైనధరలు రాబట్టుకునేదానికి గ్రైన్ కంట్రోలు ఆర్డరు తమకుకలుగనున్న అరిష్టాలను తెలుసుకొని వానిని ఎదుర్కొడానికి, వేలకు వేలుగా సభకు హాజరై సభను జయప్రదము చేయగోర్తారు.

ఏలూరులో రేషనింగు
12 రోజుల బియ్యం నిల్వ

ఏలూరు, సెప్టెంబరు 21: ఏలూరునందు జూనుసెలలో రేషనింగు ప్రారంభించినపుడు, అవసరమును ఎదుర్కొనుటకు అధికారులు సేకరించిన నిలువలు నానాటికి తరిగిపోయి యిపుడు యింకకూడ 12 రోజులకు సరిపోవు బియ్యం మాత్రమే రేషను బియ్యం టోకుగా సప్లయిచేసే వర్తకుల వద్ద నిలువయున్నవి.

రేషనింగు ప్రారంభించినపుడు వారమునకు సుమారు 300 టన్నుల బియ్యము ఖర్చవునని అధికారులు అంచనావేసినప్పటికి, అసలు ప్రస్తుతము వారమునకు 171 టన్నులు సమానుగా ఖర్చవుచున్నవి. ప్రస్తుతము మిల్లులవద్ద సుమారు 300 టన్నులబియ్యం మాత్రమే నిలువయున్నవి. ఈ నిలువ 12 రోజులకుమాత్రము సరిపోవును. అందువలన మరల తగిన నిలువలు సమకూర్చుకొనుటకు అధికారులు రిక్విజిషనుపద్ధతిప్రకారము ప్రయత్నించుచున్నారు. గాని, ఈ జిల్లాలో అంచనావేయబడిన సర్ ప్లస్ స్టాకు అంతయూ యిదివరకే రిక్విజిషను చేయబడినది. అందువలన సరకు సులభముగ లభించుటలేదు. ఈ పరిస్థితి యంతయూ విచారించుటకు జిల్లా కలెక్టరుగారు రేపటి 27 వ తేదీని రేషను మిల్లు యజమానులను పిలుచనంపిరని తెలియుచున్నది. (స్వ. వి)

ఎమ్మిగనూరు చేనేత సహకార ఉత్పత్తి విక్రయసంఘం

ఎమ్మిగనూరు, సెప్టెంబరు 22: చేనేత సేవకసంఘాధ్యక్షులు శ్రీ పెండేం వెంకట్రాములుగారిట్లు వ్రాస్తున్నారు: ఆదోనికి 18 మైళ్ల దూరంలోగల ఎమ్మిగనూరు చేనేతసహకారఉత్పత్తి విక్రయసంఘం ఒక లక్షరూపాయలు వెచ్చించి కొనలేని నొకదానిని నిర్మించుటకు తలపెట్టినది. ఇందు 200 ని జేశేరము లుండగలవు

ప్రభుత్వోద్యోగులతో సమానజీతం లేర్పర్చవలెను
మా గోదావరిస్థానిక సంస్థల యుద్యోగుల విన్నపము

ఏలూరు, సెప్టెంబరు 18: నిన్న సాయంకాలము ప. గో. జిల్లాబోర్డు భవనమున శ్రీ కాం. రామచంద్రరావుగారి అధ్యక్షతను జరిగిన ప. గో. జిల్లా స్థానికసంస్థల యుద్యోగుల సంఘ కార్యనిర్వాహకవర్గ సమావేశమందు, ప్రభుత్వోద్యోగుల జీతముల స్కేళ్ళు పునర్విచారణచేయు నిమిత్తం ప్రత్యేకోద్యోగిని నియమించినందులకు ప్రభుత్వమువారి నభినందించుచూ, ఆ విచారణలో స్థానికసంస్థల యుద్యోగుల జీతముల స్కేళ్ళు పరిశీలన గూడ చేస్తే, వారికి ప్రభుత్వోద్యోగులతో సమానమగు జీతము లందునట్లే చేయవలెనని ప్రభుత్వమువారిని గోరుచూ తీర్మానించిరి.

శ్రీ దండు వారాయణరావుగారి మరణమునకు సానుభూతిని వ్యక్తపరచుచూ మరొక తీర్మానము గావింపబడెను.

ఈ సంవత్సరం మహాసభ నిడదవోలులో అక్టోబరు 8 వ తేదీని జరుపుటకు నిశ్చయింపబడెను. (స్వ. వి.)



రవాణాలు సక్రమంగా లేనందున ప్రకటించిన రకాలన్ని దొరకకపోవచ్చు.
స్టాకులో నరకు వున్నంతవరకు, ఆర్డరు సక్రమంగా నిర్వహింపబడును.
వెస్టు ఎండ్ వాచ్ కంపెనీ, బొంబాయి అండ్ కలకత్తా.

రాయలసీమ బ్యాంక్ లిమిటెడ్
హెడ్ ఆఫీసు: బళ్లారి.
బ్యాంకుయొక్క శాఖలు ధర్మావరం మరియు పామిడియందు 27-9-1944 బుధవారము నాడు తెరువబడును.

ఇతర శాఖలు:—అనంతపురం, బళ్లారి, కొట్టూరు హరపనహళ్ళి, రాయదుర్గము, తిమ్మనచెర్ల (గుంతకల్), కదిరి, ఉరవకొండ మరియు పత్తికొండ.

ఫ్లోరి హెయిర్ ఆయిలుతో మీ శిరోజములకు పోషణ చేయనియెడల మీ ముఖములోని ఆనెన్నెల నవ్వు మేఘావృతమైనట్లుండును. ఆధునికమైన యీ సువాసన నూనె తలవెంట్రుకలు మృదువుగాను, అందముగాను నుండునట్లు చేయును. దానిలో గల బౌషధగుణము, తలకు చుండ్రు మొదలైన జబ్బులను రానీయదు.

మీ ముఖమునకు ఫ్లోరి స్నో మరియు సౌందర్యకోమదము.
ఫ్లోరి టోయిలెట్ క్రీం రాత్రులందు మీ చర్మమునకు మంచి గుణమొసంగును.
ప్రతి చోట దొరకును.

మదరాసు ధరలు

మదరాసు, సెప్టెంబరు 27:

వేరుసెనగ : (331 పౌ॥ దా॥ 1 కి ఎక్సు కోస్తా గిద్దంగుల) గ్రాన్దరకం పెషిపాట్సు టిటా ఆర్డినరీ 60-0-0. 61-0-0 వేరుసెనగ నూనె (ఇంగ్లీషు కాండి 500 పౌను గలది) 1 కి చెక్కుంపకం స్టాండర్డు ఎక్సుపెల్లర్ సేల్సుటాక్సు తో న హా 140 0-0 పెంకాయ నూనె 33 పౌను గలదన్నా 1 కి 18-8-9 కొబ్బరి కాయలు (సిలోనురకం) 1100 కి 130-0-0. 150-0-0 : రెండోరకం కొరడాచేరి 95-0-0 105-0-0 : అముదము (మిల్ డిలివరీ) ఎక్సు పెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులుగలది 11 వ రకం 190-0-0

చక్కెర : కాన్పూరు 47-5-6. 47-6-9: బంగారు, వెండి : నవరసు 1 కి (రిల్లరవర) 45-2-0 పెట్లాబంగారు తులం 67-0-0: పీసువెండి తులము 100 కి (రెడి) 122-0-0 తులం వెండి 1 కి 1-5-0.

సేల్సుటాక్సు, ప్రత్యేకం

వరంగల్ వాస్తవ్యుడు రెల్లంకి నాగభూషణం 20 ఏండ్లు యురకుకు 2 నెలలనుండి కనిపించుటలేదు. ఎవరైనను చూచినయెడల, ఆతనిని ఆపి, మాకు తెలిగ్రాం యిచ్చినచో రు 10/- లు బహుమతి యొసంగబడును.

మద్దాల అనంతరావు,
వరంగల్ (సైదాం).

కుష్ఠు, బొల్లివ గైరా

మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో. (రిజిష్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

నెరసిన వెంట్రుకలు

పోగొట్టుకొనుడు

"హెయిర్ హైలాయిలు" (రిజిష్టర్డు)



వెంట్రుకలు యెంతనెరసినా సరే, అమూలాగ్రంగా వదలగా నిగనిగలాడునట్లు చేయును. ఇది 10 సంవత్సరములకు పైగా దాక్షణ్యతే వాడుచు విధాన్నుచేయుచుండినది. రంగుచేయడం మాని పెయ్యండి. నేటినుంచే బదలైన్ వాడడం ప్రారంభించండి. పెద్ద సీసా రు 3-4/-లు, చిన్నసీసా రు 2/- మూడుసీసాలు కొంటే పోస్టేజి ఉచితం.

ఏజంట్లు—అప్పా అండ్ కో,
285, చైనాబజారురోడ్డు, మద్రాసు.
స్టాకిస్టులు:—సి. జె. సేత్, 2, బందర

కాల్యోరా

బాల సంరక్షణి

శిశువులకు కలుగు మలబద్ధకము, ఉబ్బరము, పురుగులు, వాంతి, విరేచనము, దాహాలు, జ్వరము, జీర్ణకాంక్ష రోగములను నివారించుచున్నది. దంతోత్పత్తిని సుఖవంతముగా చేయుచున్నది. శిశువులను బలంగాను, కార్యవంతులుగాను చేయుచున్నది.

బాటిల్ రూ. 1
శిశువులకు ఉచితము

కలకత్తా—వి. ఎల్. ఎన్. ఛటర్జీ అండ్ కంపెనీ లిమిటెడ్
రేటులు వెల్లడి, 250, మద్రాసు
స్టాకిస్టులు—వాడా అండు కంపెనీ, మద్రాసు
ఈ యాస్పిలో అన్ని హాపులందును దొరకును.

ఆంధ్రదేశమునకు యేజంట్లు:
సీ లా రా మా ం జ నే య
జనరల్ యేజన్సీస్, బెజవాడ.

శ్రీ రామనాథన్ గారి దుష్ప్రచారము

శ్రీ టి. ఎన్. రామిరెడ్డిగారి ప్రకటన

రిష్తారు, సెప్టెంబరు 25: ఆంధ్రగా ష్ట్ర సమస్యా విషయమై శ్రీ రామనాథన్ గారు చేయు దుష్ప్రచారమునుగూర్చి నిన్నటి దిన మిచ్చటికి వచ్చియుండిన శ్రీ టి. ఎన్. రామకృష్ణారెడ్డి, ఎక్స్, ఎల్, ఏ. గారిని జూచి వారి యభిప్రాయమును కోరగా సుమారు ముప్పది సంవత్సరములనుంచి యాంధ్రదేశము దంతట ప్రకటింపబడుచుండు ఆంధ్ర రాష్ట్ర సమస్యా విషయమై శ్రీ రామనాథన్ గారు చేయు ఆక్షేప్య, అసంబద్ధ ప్రచారము గుర్తించి లక్ష్యపెట్టి బదులొసంగుటయే యట్టి ప్రచారమునకు ప్రాముఖ్యత నిచ్చినట్లు అగునని శ్రీ రెడ్డి గారు చెప్పిరి.

మన మట్టి ప్రచారమును లక్ష్యపెట్టక పోయినచో దాని కొద్దిరోజులలో స్వయముగా నశించిపోవునన్నిన్ని చెప్పిరి.

మరియు గాంధి, శ్రీ సంభాషణను గూర్చి శ్రీ రెడ్డిగారిని ప్రశ్నింపగా, వారు కుల సంభాషణ జయప్రదముగా ముగియుటకును త్వరలో స్వతంత్రత కేకూర్చుటకును దేవుని ప్రార్థించుచున్నానన్న బదులొసంగిరి. (స్వ. వి)

బందరు మునిసిపాలిటీ

పరిపాలన బాగులేదని జిల్లాకలెక్టరు విమర్శ

బందరు, సెప్టెంబరు 25: బందరు పురపాలకసంఘం పరిపాలనగూర్చి జిల్లాకలెక్టరుగారు యిట్లు వ్రాసిరి:—పరిపాలన ఏమీ సంతృప్తికరంగా లేదు. ఊరినిండా మురికే, ఆరోగ్యశాఖోద్యోగి ఆదమరచి నిద్రించినట్లే లేదు. ఉప్పెనవచ్చి కడిగితేగాని పోనంత మురికి మధ్యభాగంలో గలదు. దుకాణాలు రోడ్లపైకి వచ్చేస్తున్నాయి.

మేనండి ఆగస్టురకరకు కొళాయి నీరు కంపు. నేనెన్నో ఫిర్యాదులుచేసినా సరకు చేయలేదు. మునిసిపలు సభ్యులు అధ్యక్షులు తమ కార్యక్రమాలు మరచిపోయినట్లున్నారు కమిషనరుకి యీపార్థులలో ఏమీ అధికారమున్నట్లు లేదు. మునిసిపాలిటీ చురుకగ పనిచేయుటకు ఏమేనా చేయాలి. (స్వ. వి)

నెల్లూరులో కస్తూరీ బా ఉన్నత బాలికాపాఠశాల

జెనీవా, సెప్టెంబరు 26: శ్రీ టి రాజు రెడ్డిగారు, నెల్లూరువాస్తవ్యులు, కస్తూరీబా స్మారకనిధికి రూ 50,000 ల విరాళం యిచ్చారు. యీ మొత్తాన్ని నెల్లూరులో కస్తూరీ బా బాలికల ఉన్నత పాఠశాలను నిర్మించుటకు నిర్దేశింపబడెను.

సి. బాలగంగాధరంపిళ్ళగారు, ఏయూ లేవనింగు ఆఫీసరు, మదరాసు 1 సెల సెలవొసంగబడింది. సెలవాఖరున కడప ఏరియాలేవనింగు ఆఫీసరుగ నియమించబడిరి.

టి. కె. సుందరం అయ్యంగార్ అండ్ సన్సు లిమిటెడ్.

రోడ్డు రవాణాలో ప్రాధాన్యం సంపాదించ నిశ్చయించుకొని టి. కె. సుందరం అయ్యంగార్ అండ్ సన్సు లిమిటెడ్ 1939 లో 11 బస్సులతో ఒకకంపెనీ స్థాపించిరి. క్రమేపీ ఇందుతో ఇంకా ఇలాంటి ఇతరకంపెనీలు కలిసి నేడు వీరి బస్సులు దాదాపు దక్షిణదేశమంతటను పనిచేయుచున్నవి. ఈ స్వాసు అగ్రగణిక పద్ధతులవైపు ఎంత కట్టుదిట్టముగ నడుపబడుచుండినదియు టి. కె. సుందరం అయ్యంగార్ అండ్ సన్సు లిమిటెడ్ అండ్ గోడ్ హాలింగ్ అను పేరున ప్రచురితమైన కరపత్రమున విపరముగ తెల్పబడియున్నది. ఓవర్‌లోడింగ్ లేకుండుట, టైముప్రకారము నడచుట, గడ 5 సంవత్సరములలోను చెప్పుకొనదగిన ప్రమాదమొక్కటియు లేకుండుట, సదుపాయములకు తగిన సౌకర్యములు - ఇవి బస్సు సర్వీసులలో సాధారణముగా అనుపడునవికావు టి. వి. యస్. అయ్యంగార్ అండ్ సన్సు వారిపద్ధతులు ఇతర బస్సు సర్వీసుకంపెనీలు అవశ్యము గమనించదగియున్నవి.

నవలలు-నాటకములు-కథలు-

నవల అనిన ఒకని జీవితమును రసవంతముగావర్ణించునది. నాటక మనిన ఒకని జీవితమును చమత్కారముగా చూపించునది. కథ అనిన ఒకని జీవితమునందలి రమ్యమైన ఒక ఘట్టమును విడమర్చి చెప్పునది. సరస్వతీ గ్రంథమండలివారి 45 నవలలు, 11 నాటకములు 25 కథల పుస్తకములు ఇందుకు పేరుబడినవి. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి.

ఆశ వదలుకొనవద్దు

మీరు దూరదృష్టి కలవారైనట్లు యితే మీకు కలిగిన నష్టములను తిరిగి భర్తీచేసుకోవచ్చును. బొంబాయిలో ప్రత్తి, నండి, బంగారం, హెస్సియన్సు, నూలు, మొదలైన వాటి వ్యాపారము చేయుటకుగాను, మా డెయిలీ రిపోర్టులను చదవండి. మా కాంటాక్టర్లగారేక, మా రిపోర్టులను చదివి మీ వ్యాపారమును వృద్ధిపరచుకొనండి.

Phone: 33906. SHRINATH & CO., 43, Gaivadi, Bombay. Grams: Pardepar.

మిత్రసరఫరా మార్గ విచ్ఛేదనకు జర్మనీ యత్నం

హాలెండులో శత్రుసేనల ప్రతిఘటన

లండన్, సెప్టెంబరు 26: జనరల్ డిస్సీ ద్వితీయ సైన్యం ఇండ్ హోవెన్‌కు ఆగ్నేయంగా తన స్థావరాన్ని విస్తరింపజేసుకున్నది. జర్మనీ సరిహద్దుకు 10 మైళ్ళ దూరంలోనున్న డీస్లెన్ పట్టణం ఈనెలలో చేజిక్కించుకుంది.

నిజ్మెగెన్‌కు దక్షిణంగా రీపెం, మిల్ ప్రాంతాలలోని మిత్రసేన బాస్సీ మిల్ అనే పట్టణానికి దక్షిణంగా మ్యూస్ నదిని దాటగలిగినవి. హాలెండులో మిత్రసరఫరా మార్గానికి సమీపంగా వున్న మేసిక్ ప్రాంతాన్ని వెల్జిక్‌కు నేనచేసింది. లాస్, హీసెల్ అనే 2 పట్టణాలను కూడా చేరింది. ఇవి రెండూ గ్రేవ్ అనే పట్టణానికి 10 మైళ్లు దక్షిణంగా వున్నవి.

ఆంట్వెర్ప్-టర్న్ హౌట్ కాల్వకు అడ్డుగా బ్రిటిష్ సేనలు జయప్రదంగా పురోగమనం సాగిస్తున్నవి. కాల్వకు ఉత్తరంగా జర్మన్ ప్రతిఘటన యెక్కువవుతున్నది

ఐండ్ హోవెన్ వద్ద వున్న మిత్రసరఫరా మార్గాన్ని నరికివేయడానికి జర్మనులు చేసిన ప్రయత్నం ఘోరమైంది.

తూర్పు దిశన వున్న మ్యూస్ నది జర్మనులకి జనరల్ డిస్సీ సేల కుడిపార్శ్వంలో బ్రిటిష్, బెల్జియన్ గస్తీదళాలు 42 మైళ్ల రంగంలో నెమలిపింఛం మాదిరి విస్తరిస్తున్నవని రాయిటరు ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు. ఈ మ్యూస్ నదినే హాలెండులో మాస్ నది అని అంటారు. ఈ నదిపై వున్న పంటెనలను జర్మనులు ధ్వంసం చేస్తున్నారు.

బ్రిటిష్ సేనలు వెఫెల్‌కు తూర్పుగా 18 మైళ్లలో వున్న గ్రోనింగెన్ పట్టణాన్ని చేరినవి. వాల్ నదికి తూర్పుగా ద్వితీయ సైన్యగస్తీదళాలు ఆస్సీ పట్టణాన్ని చేరుతున్నవి. జనరల్ డిస్సీ సేనలు కుడిభాగం హాలెండులో తూర్పు దిశకు తోసుకుపోతున్నది

ఐండ్ హోవెన్‌కు 15 మైళ్లు ఆగ్నేయంగావున్న వీర్ట అనే పట్టణాన్ని దాటి బెల్జియన్ గస్తీసేనలు పురోగమించినవి బెల్జియం-జర్మనీ సరిహద్దులోవున్న మెనిక్‌కు ఉత్తరంగా కూడా మిత్రపురోగమనం సాగుతున్నది హ్యూర్మీకి ఉత్తరంగా నిజ్మెగన్‌కు దక్షిణంగా వున్నచోట శత్రుశేషం లేకుండా చేయడమవుతున్నది.

ఆర్నెమ్ యుద్ధం

ఆర్నెమ్‌కు పశ్చిమంగా బ్రిటిష్ పారాషూట్ సేనలు ఇప్పటికీ భీకర సమరం సాగిస్తునవే, జర్మన్ సేనలు వైపునది దిగువ భాగంలోను, మాస్ నదివద్దను రక్షణలు నిర్మించుకుంటున్నవని రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు.

మిత్రసేనల సరఫరామార్గాన్ని ఛేదించడానికి జర్మనులు భయంకరమైన ఎదురుదాడులు సాగిస్తున్నారు. నిజ్మెగన్-ఆర్నెమ్‌లమధ్య రహదారిపై వున్న ఎల్స్ట్ పట్టణం ఇప్పటికీ జర్మనుల అధీనంలోనే వున్నది. ఐతే, ఇంతమాత్రంచేత మిత్రసరఫరా అందుబాటుకు అవాంతరమేమీ కలగడంలేదు. సరఫరామార్గ వెడల్పు ఇప్పుడు రెట్టింపైంది

ఐండ్ హోవెన్‌కు తూర్పుగా 7 మైళ్ల లోవున్న హెల్మాండ్ మిత్రవశమైంది. పశ్చిమంగావున్న రూసెల్‌కు కూడా మిత్రసేన చేరింది. ఐండ్ హోవెన్‌కు 15 మైళ్లు వైరుతిదిశగా తీవ్రయుద్ధం సాగుతున్నది

టిడ్డింవైపు మిత్రపురోగమనం

భామో లింగ్‌లింగ్ రస్తాలో శత్రుసేనలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26: పశ్చిమోత్తర బర్మాలో టిడ్డింవైపు పురోగమనంలో శత్రుస్థావరాన్ని సమీపిస్తున్న పంచమ భారతీయ డివిజనుకు శత్రువునుండి యింకా ప్రతిఘటన లేదు.

పాల్వీన్ రంగంలో భామో లింగ్‌లింగ్ రస్తాన జపానుసేనలు కొన్ని అయత్తమైయున్నట్లు వార్తలు వెలువడుతున్నవి. ఈ సేనలు శీతకాల విజృంభణకు ఉద్దేశింపబడియుండవచ్చును. బహుశా యీ అర్కడ ఉత్తరంనుండి చైనాసేనలు బర్మాలోని స్టిల్వెల్ సేనలు సంధించకుండా అడ్డుటకు నిర్దేశింపబడియుండవచ్చును. ఈ ఉభయసేనల గస్తీసైనికులు మాత్రం కలుసుకోగలిగారు గాని అడులు యీ రెండు ప్రధానసేనల మధ్యగల ప్రదేశం అస్యతమగ్నమప్రదేశంగా నుండుటచేత వాటి కలయిక నిక్కలికష్టము కావచ్చును ఈ రెండు సేనల కలయికను అడ్డుపరుచుటకు కొబోలు జపానీయులు భామో లింగ్‌రోడులో అయత్తమగుచున్నారు.

అమెరికనుల కొత్త ముట్టడి

మోసిల్లీలో యులో మిత్రపురోగమనం

లండన్, సెప్టెంబరు 26: అమెరికన్ సేనలు-ఫ్రెంచ్-కామాంట్ ప్రాంతంలో పెద్దపెట్టున ముట్టడి ప్రారంభించినవని జర్మన్ వార్తాసంస్థ ప్రకటిస్తున్నది.

మోసిల్లీలోయులో మిత్రసేనలు స్వల్ప పురోగమనం సాధించినవని ఐసెన్‌హోవర్ కార్యాలయ ప్రకటన లూక్సెంబర్గ్ ప్రాంతంలో మిత్రసేనలు బినామినల్ ప్రాంతంలో స్థానిక విజయాలను సాధించినవి. ఎనాల్ కాల్వదగ్గర తూర్పుగా చాలామైళ్లు ముందుకు పోగలిగినవి. టెల్ ఫోర్టు పశ్చిమంగా మిత్రకవచ కాల్వల దగ్గరకు చాలా జయములను సాధించినవి.

సీగ్ ఫ్రీడ్ శ్రేణికి పశ్చిమంగా దాదాపు 20 మైళ్లలో బలాలను సహాయత్తపరచుచున్న జర్మనులు మోసిల్లీ ప్రాంతంలో జనరల్ పాటన్ సేనలపై తీవ్రమైన ఎదురుదాడులు తగలను సాగిస్తున్నారు ఐతే ఈ యెదురుదాడులు ఇప్పటివరకు ఫలించలేదు. స్టోల్బర్గ్‌దగ్గర జర్మన్ ఫిరంగి కాల్పులు ఉధృతం యెక్కువైంది ఆకెన్ ప్రాంతంలో నిన్న ఆహారసామగ్రిని మింగుటకు నే ఉద్దేశంతో జర్మనేతర శరణార్థులను మిత్రశ్రేణులకి తరిమివేశారు. నాజీలకి తూర్పుగా జర్మనులు సాగించిన పెద్ద దుర్దాడికి మిత్రసేన తట్టుకోవేసింది.

నాజీ నష్టాలు

పశ్చిమరంగంలో ప్రస్తుతం పోరాడుతున్న నాజీసేనకు రెట్టింపు సైన్యాన్ని హిట్లర్ ఇప్పటివరకు కోల్పోయాడు ఉత్తరదిశన బెల్జియం మొదలు దక్షిణాన బ్రెస్ట్ కనుమవరకు జర్మనులు 20 మొదలు 30 వరకు సైనిక చారులను ఇప్పుడు ప్రయోగించారు. వీని సంఖ్యాబలం, మూడు లేక 4½ లక్షలు వుండవచ్చు. ఈరంగంలో దాదాపు 5 లక్షలమంది నాజీలు తీవ్రంగా గాయపడి వుంటారని అంచనా. అంటే మొత్తం 8 లక్షలమంది మొదట పాల్గొని వుండాలి

ఇటలీలో మిత్రసేనల పురోగమనం

జర్మన్ అదనపుబలాల ప్రతిఘటన

లండన్, సెప్టెంబరు 26: అష్టమసేన బలాలు రుబికాన్ నదిని పశ్చిమాన్ దాటినవని మిత్ర కార్యాలయ ప్రకటన తెలుపుచున్నది పంచమసేన బోలోనాపై పుముట్టడులు సాగిస్తూ రెండు పట్టణాలను, కొన్ని ఉన్నత ప్రదేశాలను పట్టుకొనెను. శత్రునిరోధం ఎక్కువగా నుండినప్పటికీ మిత్రబలాలు శత్రువుండి చాలా ప్రదేశము పట్టుకోగలిగినవి.

బోలోనాకు దక్షిణాన శత్రునిరోధం

బోలోనాకు 20 మైళ్ల దక్షిణాన ఒక శ్రేణిని కాపాడుకోటానికి మార్షల్ కెసెలింగ్ సేనాని కొత్తగా ఉద్దండమైన అదనపుబలాలను పోరాటంలోకి ఉరికించియున్నాడు. జర్మనులు అత్యంత భీకరముగా పోరాడుచున్నారు. అమెరికనులు మాంటేలా ఫెకోద్ద ప్రాంతాలు గోనద్ద మూడు శత్రుదాడులను ప్రతిఘటించారు. ఇపుడు మిత్రసేనలు గాతిక్ శ్రేణికి కొంత ఉత్తరంగా నున్నవి.

16 వేల జర్మనుల నష్టం

గాతిక్ శ్రేణిపై అష్టమసేన దాడి ప్రారంభించినది మొదలు 16 వేల జర్మనులు హతశేషులైనట్లు లెక్క తేలుస్తున్నది అష్టమసేన 30 రోజులలో 30 మైళ్లు పురోగమించినది. (రాయిటరు)

బెల్జియం మంత్రివర్గం

లండను, సెప్టెంబరు 26: బెల్జియంలో 19 మంది మంత్రులు గల ఒక క్రొత్త ప్రభుత్వం ఏర్పడినదని నేడు రాత్రి (మంగళవారం) బృసెల్సు రేడియో ప్రకటించింది. అందులో 7 కాథలిక్కులు, 5 సోషలిస్టులు, 3 మితవాదులు, 2 నివ్వరుపువారు, 2 కమ్యూనిస్టులు. బెల్జియం ప్రభుత్వంలో కమ్యూనిస్టు ప్రాతినిధ్యం ఇదే ప్రథమం.

ప్రధాని హెచ్ట్ పైర్‌లాట్, విదేశీ వ్యవహార మంత్రి పాల్ హెన్రీస్పీల్, బలసరాజ్యాల మంత్రి డిల్లీస్ వాకర్.

భారతీయ సైనికుల ధైర్యసాహసాలు

అమెరికనుల ఆరోపణలకు అమెరికఖండన

లండను, సెప్టెంబరు 26: ఇటలీలో యుద్ధం చేస్తున్న భారతీయ దళాలను తనిఖీ చేయడానికై వెళ్లియుండి ఇప్పుడే తిరిగి వచ్చిన అమెరికమంత్రి నే బోకవత్రికా సమావేశంలో మాట్లాడుతూ, భారతీయ సైనికులు పాటుకూటి పోరాటమే యుద్ధంలో కిరాతకులనీ, యుద్ధంపట్ల వారికి శ్రద్ధాసక్తులు లేనే లేవనీ, వారి గుండెనిబ్బరంకూడా అంతంతగానే కనిపిస్తున్నదనీ అమెరికనులు చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. యావత్తు భారతీయ దళాలున్న ఒక్క ధైర్యసాహసాలకేకాక ఆశ్చర్యకరమైన కట్టుబాటుకూ, మంచి నడవడికకూడా సర్వత్రా మెప్పులు గడించారని అమెరికనులన్నారు.

వాన్‌గార్డు ఫైర్ & జనరల్

యిన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్.

308-309, లింగిచెట్టివీధి, మదరాసు.

అగ్ని, మోటార్, నౌక, కార్మికుల పరిహారము, తదితర సాధారణభీమాల వ్యాపారము చేయబడును.

మా యేజంట్లు, అగ్రవైజర్లు లేక చీఫ్ యేజంట్లుగా పనిచేయుటకు మంచి పలుకుబడిగలవారినుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. మంచి సామర్థ్యముతో పనిచేయువారికి దివ్యమైన తరుణము.

హెచ్. డి. రాజా,
జనరల్ మేనేజరు.

N. P. B.

27-9-44 తేదీ ఆంధ్రదేశమంతటా విడుదల

ఒకరోజు రాజు

(తెలుగులో)

నటించినది:
అమంచర్ల గోపాలరావు,
సుమతి,
ఎం ఎస్. నరసింహారావు,
డా॥ శివరామకృష్ణ,
మేనక,
సంపూర్ణ.

హాస్యపూరితమైన చిత్రరాజము.
సంగీతము, పాటలు, నృత్యములు.
ఆబాలగోపాలమునకు ఆనందముగొలిపే చిత్రము.

చమరియా రిలీజు.

కొనండి

ఇండియా ప్రభుత్వపు

బహుమతి పత్రాలు

సంపూర్ణ క్షేమకరమే. పెద్ద కొక్కపు బహుమానం గెలవడానికి సంవత్సరానికి రెండుసారులు అవకాశం. రూ. 100 పత్రాల ఒక్కొక లక్షవిభాగాల కరపకు మొదటి బహుమానం రూ. 50,000. రెండవ బహుమానం రూ. 20,000 పొందిన రెండు బహుమానములు. మూడో బహుమానం రూ. 5000 పొందిన రెండు బహుమానములు. ఒక్కొక మాసపు టీట్లు తీసే మొత్తం బహుమానుల ధనం 1 లక్ష రూపాయలు. రూ 10 పత్రాలకు, మొదటి బహుమానం రూ. 2500. రెండో బహుమానం రూ. 1250 పొందిన రెండు బహుమానములు, మూడో బహుమానం రూ. 500 పొందిన ఐదు బహుమానములు, నాల్గో బహుమానం 250 రూ. పొందిన పది బహుమానములు. మొత్తం ఒక్కొక వారపు ఒక్కొక మాసపు టీట్లు తీసే టప్పుడు బహుమానుల ధనం దాదాపు 10,000 రూ. కలిసిన పత్రాలు మళ్ళీ బహుమానాలను సంపాదించవచ్చును. మూలధనం మొత్తాలపై రాబడిపన్ను గాని, సూపర్ టాక్సుగాని, అధికలాభాల పన్నుగాని, కాన్స్కిలేషన్ పన్నుగాని లేవు కొనడం సులువు; బహుమానములను నేకరించడం సులువు. మీ పెట్టుబడి ధనం 1940 జనవరి 15 న గాని తర్వాతగాని పూర్తి మొత్తం మీరు వాపసు తీసుకోవచ్చును. పూర్తి వివరాలను, ఇండియాలోని ఏ రిజర్వుబ్యాంకు ఆఫీసుగాని, ఇండియన్ బ్యాంకు ఆఫీసుగాని, బ్రిటిష్ ఇండియాలోని గవర్నమెంటు ట్రెజరీగాని, ఇండియా ప్రభుత్వం వారి ట్రెజరీ వ్యాపారం చేసే ఏ ఇండియన్ సంస్థా వంతులగాని, దరఖాస్తు చెయ్యండి.



ఇండియా ప్రభుత్వం వారి అగ్రిమ రాఖ వారి ప్రకటన. — — — — AAA 966 TG

Edited, Printed & Published by S.SambhuPrasad at the Andhra Patrika Press, 7 Thambu Chetty St., Madras